RNI No.: TELTEL2015/62825

# తెలంగాణ సేన

TELANGANA SENA TELUGU DAILY

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో

తెలంగాణ సేన దినపత్రికలో పనిచేయుటకు

విలేకరులు కావలెను

జిల్లా రిపోర్టర్ లు, నియోజకవర్గ రిపోర్టర్ లు, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ లు కావలెను.

9959236324 9951247932

PUBLISHED FROM : HYDERABAD సంపుటి : 10 సంచిక : 332 శుక్రవారం 04 - 07 - 2025 ఎడిటర్ : బొమ్మరబోయున వెంకన్న ముదిరాజ్ అసోసియేట్ ఎడిటర్ : కే రాజేంద్ర ప్రసాద్ పేజీలు : 08 వెల : 2 రూ/-

## పెట్టుబడులకు కేంద్రంగా తెలంగాణ



- మహేశ్వరంలో ఇండస్ట్రియల్ పార్కును ప్రారంభించిన సీఎం రేవంత్
- వందేళ్ల లక్ష్యంతో 'విజన్-2047' ప్రణాళికను రచిస్తున్నామన్న ప్రభుత్వం
- తయారీ రంగంలో 9 శాతానికి పైగా వృద్ధి సాధించామన్న మంత్రి శ్రీధర్ బాబు
- 15 రోజుల్లోనే పరిశ్రమల అనుమతులు మంజూరు చేస్తున్నామని వెల్లడి

తెలంగాణ రాష్ట్ర పర్యటనలో భాగంగా ఏఐసీసీ చీఫ్ మల్లికార్జున ఖర్గే హైదరాబాద్ చేరుకున్నారు. శంషాబాద్ ఎయిర్‌పోర్ట్‌లో ఆయనకు సీఎం రేవంత్ రెడ్డితోపాటు మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు స్వాగతం పలికారు. హైదరాబాద్‌ను ప్రపంచ పెట్టుబడుల కేంద్రంగా తీర్చిదిద్దేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రయత్నిస్తోందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. గురువారం మహేశ్వరంలో మలబార్ జెమ్స్ అండ్ జ్యువెలరీ తయారీ యూనిట్‌ను ఆయన ప్రారంభించారు. అనంతరం సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. మహేశ్వరంలో మలబార్ తయారీ యూనిట్ ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందన్నారు. డిసెంబర్ 9వ తేదీన తెలంగాణ రైజింగ్-2047 విజన్ డాక్యుమెంట్‌ను ఆవిష్కరించబోతున్నట్లు ఈ సందర్భంగా ముఖ్యమంత్రి - మిగతా 2 లో

### ఏఐసీసీ ఇన్‌చార్జ్ మీనాక్షి నటరాజన్‌తో మంత్రి కొండా సురేఖ, మురళి భేటీ



- వరంగల్ కాంగ్రెస్‌లో ముదురుతున్న విభేదాలు
- మీనాక్షి నటరాజన్‌ను కలిసిన కొండా దంపతులు
- ఏఐసీసీ ఇన్‌చార్జ్ మీనాక్షి నటరాజన్‌తో మంత్రి కొండా సురేఖ, మురళి భేటీ
- జిల్లా రాజకీయ పరిణామాలపై హైకమాండ్‌కు నివేదిక సమర్పణ
- మంత్రిగా తాను తప్పు చేయలేదన్న సురేఖ
- వలస ఎమ్మెల్యేలు రాజీనామా చేయాలని డిమాండ్ చేసిన కొండా మురళి
- కుమార్తె రాజకీయ భవిష్యత్తును సమర్థించుకున్న కొండా దంపతులు

## జీతాల్లో హైదరాబాద్‌దే అగ్రస్థానం



- అనుభవజ్ఞులకు అత్యధిక జీతాలు అందిస్తున్న నగరంగా హైదరాబాద్
- ఉద్యోగంలో కొత్తగా చేరే ఫ్రెషర్స్‌కు చెన్నైలో బెస్ట్ శాలరీలు
- ఇండీడ్ 'పేమ్యాప్ సర్వే'లో వెల్లడైన కీలక విషయాలు
- ఢిల్లీ, ముంబైలలో జీవన వ్యయానికి సరిపోని జీతాలు
- జీతాల విషయంలో ఐటీ రంగం ఆధిపత్యం యథాతథం

భారతదేశంలో ఉద్యోగ వేతనాల విషయంలో సరికొత్త ట్రెండ్ మొదలైంది. ఒకప్పుడు బెంగళూరు, ముంబై, ఢిల్లీ వంటి మహానగరాలు మాత్రమే అధిక జీతాలకు చిరునామాగా ఉండేవి. కానీ ఇప్పుడు ఆ పరిస్థితి మారుతోంది. ముఖ్యంగా దక్షిణాది నగరాలైన చెన్నై, హైదరాబాద్‌తో పాటు అహ్మదాబాద్ వంటి నగరాలు కొత్త శాలరీ హాట్‌స్పాట్లుగా ఎదుగుతున్నాయి. ప్రముఖ జాబ్ పోర్టల్ 'ఇండీడ్' విడుదల చేసిన - మిగతా 2 లో

## "అమర్‌నాథ్" యాత్ర షురూ!



- అమర్‌నాథ్ 3,880 కిలోమీటర్ల ఎత్తులో ఉన్న మంచు శివలింగానికి తొలి పూజ
- అమర్‌నాథ్ క్షేత్రంలో ఉన్న మంచు శివలింగానికి తొలి పూజలు
- తొలి బ్యాచ్ యాత్రికుల్లో భాగంగా 5,892 మంది బుధవారం ఉదయం జమ్ము నుంచి బయలుదేరారు
- మొదటి బ్యాచ్ యాత్రికులు భక్తి పాటలతో మంచు లింగానికి తొలి పూజలు
- మంచు నుంచి శివలింగం ఏర్పడినందున దీనిని బాబా బర్ఫానీ అని పిలుస్తారు

దక్షిణ కశ్మీర్‌లోని హిమాలయాల్లో 3,880 మీటర్ల ఎత్తులో ఉన్న అమర్‌నాథ్ క్షేత్రంలోని మంచు శివలింగం తొలి హారతి అందుకుంది. మొదటి బ్యాచ్ యాత్రికులు భక్తి పాటలతో మంచు లింగానికి తొలి పూజలు నిర్వహించారు. అమర్‌నాథ్ పుణ్యక్షేత్ర బోర్డు ఇందుకు సంబంధించిన వీడియోను విడుదల చేసింది. తొలి బ్యాట్ యాత్రికులల్లో భాగంగా 5,892 మంది బుధవారం ఉదయం జమ్ము నుంచి బయలుదేరారు. భగవతినగర్‌లోని యాత్రి నివాస్ బేస్ క్యాంప్ నుంచి జమ్ముకశ్మీర్ లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా జెండా ఊపి ప్రారంభించారు. వారందరూ మంచు శివలింగాన్ని దర్శించుకుని పూజలు చేశారు. అమర్‌నాథ్ గుహ యాత్రికుల - మిగతా 2 లో

## కొవిడ్ వ్యాక్సిన్లతో ఆకస్మిక మరణాలపై ఎయిమ్స్ క్లారిటీ




- ఆకస్మిక మరణాలకు కొవిడ్ టీకాల ప్రభావమే కారణం కావొచ్చని కర్ణాటక సీఎం సిద్ధరామయ్య వ్యాఖ్యలు తీవ్ర దుమారాన్ని రేపాయి
- సిద్ధరామయ్యపై బయోకాన్ ఎండీ ఆగ్రహం
- కర్ణాటక సీఎం వ్యాఖ్యలను తప్పుబట్టారు
- ఢిల్లీ ఎయిమ్స్ వైద్యులతో పాటు వ్యాక్సిన్ తయారీ సంస్థ సీరమ్, బయోకాన్ ఎండీ కిరణ్ మజుందార్ సైతం స్పందించారు
- కరోనా కాలంలో అనేక మంది ప్రాణాలను కాపాడాయని వ్యాక్సిన్లను ప్రశంసించారు

ఆకస్మిక మరణాలకు కొవిడ్ టీకాల ప్రభావమే కారణం కావొచ్చని కర్ణాటక సీఎం సిద్ధరామయ్య చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారాన్ని రేపాయి. దీనిపై ఇప్పటికే ఐసీఎంఆర్, ఎయిమ్స్ లాంటి దిగ్గజ ఆరోగ్య సంస్థలు స్పష్టతను ఇచ్చాయి. తాజాగా ఢిల్లీ ఎయిమ్స్ వైద్యులతో పాటు వ్యాక్సిన్ తయారీ సంస్థ సీరమ్, బయోకాన్ ఎండీ కిరణ్ మజుందార్ సైతం స్పందించారు. కర్ణాటక సీఎం వ్యాఖ్యలను తప్పుబట్టారు. కరోనా కాలంలో అనేక మంది ప్రాణాలను కాపాడాయని వ్యాక్సిన్లను ప్రశంసించారు. "కొవిడ్ టీకాలు చాలా ప్రభావవంతంగా పనిచేశాయి. అనేకమంది ప్రాణాలను కాపాడడంలో కీలకపాత్ర పోషించాయి. కరోనా కాలంలో ప్రాణాలను కాపాడుకునేందుకు వ్యాక్సిన్లతో మాత్రమే సాధ్యం. అందుకే భారీ స్థాయిలో ప్రజలు వ్యాక్సిన్లు వేసుకున్నారు. ఫలితంగా అనేక మంది మరణం నుంచి తప్పించుకున్నారు. ఇటీవలె ఆకస్మిక గుండెపోటు మరణాలకు వ్యాక్సిన్ ప్రభావం ఉందా? - మిగతా 2 లో

## జగన్‌ను కలిసిన వల్లభనేని వంశీ



- నిన్న జైలు నుంచి విడుదలైన గన్నవరం
- మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ
- ఈ రోజు వైసీపీ అధినేత జగన్‌తో భేటీ
- కష్టకాలంలో అండగా నిలిచినందుకు అధినేతకు కృతజ్ఞతలు
- వంశీ ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్న జగన్
- దాదాపు 140 రోజుల పాటు జైల్లో ఉన్న వంశీ

### భారత్‌లో 2,500 రాజకీయ పార్టీలు ఉన్నాయ్



- మోదీ వ్యాఖ్యలకు ఘనా పార్లమెంట్ ఆశ్చర్యం
- రెండు రోజుల ఘనా పర్యటనలో భాగంగా ఆ దేశ పార్లమెంటును ఉద్దేశించి ప్రధాని ప్రసంగం
- ఘనా పార్లమెంటులో ప్రసంగించిన ప్రధాని మోదీ
- 'త్వరలోనే భారత్ మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ'

భారత్ బలంగా ఉంటే మరింత స్థిరమైన, సంపన్నమైన ప్రపంచానికి దోహదపడుతుందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. రెండు రోజుల ఘనా పర్యటనలో భాగంగా ఆ దేశ పార్లమెంటును ఉద్దేశించి ప్రధాని ప్రసంగించారు. భారత్‌లో 2500 రాజకీయ పార్టీలు ఉన్నాయని మోదీ చెప్పగానే పార్లమెంట్‌లోని సభ్యులంతా ఆశ్చర్యంతో నవ్వులు చిందించారు. మళ్లీ చెబుతున్నా అంటూ భారత్?లో 2,500 రాజకీయ పార్టీలు ఉన్నాయని అన్నారు. నిజమైన ప్రజాస్వామ్యం చర్చను ప్రోత్సహిస్తుందని, అది ప్రజలను ఏకం చేస్తుందని పేర్కొన్నారు. అలాగే గౌరవానికి మద్దతు ఇస్తుందని, మానవ హక్కులను - మిగతా 2 లో


## 'ఆరోగ్య ఆంధ్ర'కు తొలి అడుగు

- 'డింక్'తో ఎక్కడున్నా వైద్యుల సూచనలు
- ఆరోగ్య ఆంధ్ర కల సాకారానికి ముఖ్యమంత్రి చంద్రబాబు తాను ప్రాతినిధ్యం వహిస్తున్న చిత్తూరు జిల్లా కుప్పం నియోజకవర్గం నుంచే తొలి అడుగు
- కుప్పం ప్రభుత్వాసుపత్రిలో డిజిటల్ నెర్వ్ కేంద్రం ప్రారంభం
- కుప్పంలో ప్రయోగాత్మకంగా డీఎన్‌సీ నిర్వహిస్తున్న ప్రభుత్వం
- డిజిటల్ నెర్వ్ సెంటర్ ద్వారా కుప్పం ఏరియా ఆస్పత్రితో పాటు 13 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, 92 గ్రామ ఆరోగ్య కేంద్రాలను అనుసంధానం
- సకాలంలో వ్యాధి నిర్ధారణ, స్పెషలిస్ట్ వైద్యుల అపాయింట్‌మెంట్‌లు, వ్యక్తిగత కౌన్సెలింగ్ వంటి సేవలను ఈ కేంద్రం అందిస్తుంది



ఆరోగ్య ఆంధ్ర కల సాకారానికి ముఖ్యమంత్రి చంద్రబాబు తాను ప్రాతినిధ్యం వహిస్తున్న చిత్తూరు జిల్లా కుప్పం నియోజకవర్గం నుంచే తొలి అడుగు వేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం, టాటా సంస్థ సహకారంతో డిజిటల్ నెర్వ్ కేంద్రంను కుప్పం ప్రాంతీయ ఆసుపత్రిలో ఆయన ప్రారంభించారు. ఈ ప్రాజెక్టు ద్వారా రోగుల వివరాలు డిజిటలైజ్ చేయడం ద్వారా ప్రజల ఆరోగ్య సమాచారం తెలుసుకోవచ్చు. మొదటగా కుప్పం నియోజకవర్గంలో ప్రయోగాత్మకంగా సేవలు ప్రారంభించారు. త్వరలో చిత్తూరు జిల్లా వ్యాప్తంగా, తర్వాత రాష్ట్రవ్యాప్తంగా సేవలను విస్తరించ నున్నారు. అసలు ఈ డింక్ ప్రాజెక్టు ఏంటి? ఎలా పనిచేస్తుందో ఇప్పుడు తెలుసుకుందాం. వర్చువల్ విధానంలో చికిత్స: ఈ డిజిటల్ నెర్వ్ సెంటర్ ద్వారా కుప్పం ఏరియా ఆస్పత్రితో పాటు 13 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, 92 గ్రామ ఆరోగ్య కేంద్రాలను అనుసంధానించారు. దీనివల్ల ప్రతి వ్యక్తి ఆరోగ్య రికార్డులను డిజిటల్ రూపంలో భద్రపరచడమే కాకుండా వారి ఆరోగ్యాన్ని నిరంతరం పర్యవేక్షించేందుకు వీలు కలుగుతుంది. సకాలంలో వ్యాధి నిర్ధారణ, స్పెషలిస్ట్ వైద్యుల అపాయింట్‌మెంట్‌లు, వ్యక్తిగత కౌన్సెలింగ్ వంటి సేవలను ఈ కేంద్రం అందిస్తుంది. అలాగే అవసరమైన సందర్భాల్లో రోగులకు వర్చువల్ విధానంలోనే వైద్య - మిగతా 2 లో

## రాయచోటిలో ఉగ్రవాదుల అరెస్ట్



- రాయచోటిలో ఇద్దరు ఉగ్రవాదులు అరెస్టయ్యారు
- ఉగ్రవాదుల భార్యలను సైతం అరెస్ట్ చేశాం
- రాయచోటిలో అరెస్టయిన ఇద్దరు ఉగ్రవాదుల నెట్‌వర్క్‌పై లోతుగా విచారణ
- అన్నమయ్య జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు కీలక వ్యాఖ్యలు

రాయచోటిలో ఇద్దరు ఉగ్రవాదులు అరెస్టయ్యారు. ఈ నేపథ్యంలో అన్నమయ్య జిల్లా ఎస్పీ కీలక వ్యాఖ్యలు చేశారు. ఉగ్రవాదుల భార్యలను సైతం అరెస్ట్ చేశామని చెప్పారు. రాయచోటిలో అరెస్టయిన ఇద్దరు ఉగ్రవాదుల నెట్‌వర్క్‌పై లోతుగా విచారణ జరుపుతున్నామని అన్నమయ్య జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు వెల్లడించారు. గురువారం రాయచోటిలో ఎస్పీ విద్యాసాగర్ నాయుడు విలేకర్లతో మాట్లాడుతూ.. అబూబకర్ సిద్దిక్ అలియాస్ సిద్దిక్ ఐదేళ్ల క్రితం రాయచోటిలోనే వివాహం చేసుకున్నాడని తెలిపారు. ఇక మరో ఉగ్రవాది మన్సూర్ 10 ఏళ్ల కిందట - మిగతా 2 లో

## మొదటిపేజీ తరువాయి

# 'ఆరోగ్య ఆంధ్ర'కు తొలి అడుగు

నిపుణులతో మాట్లాడే అవకాశం ఉంటుంది.ఎన్టీఆర్ వైద్య సేవా పథకం సేవలను, ప్రైవేటు హాస్పిటల్స్‌ను కూడా ఈ డిజిటల్ నెర్వ్ సెంటర్ ద్వారా అనుసంధానించుకునే అవకాశం కల్పించారు. స్క్రీనింగ్ టెస్టుల నుంచి చికిత్స అనంతర తదుపరి చర్యల వరకు అన్ని సేవలు ఒకేచోట లభిస్తాయి. ప్రస్తుతం మొదటి దశలో కుప్పం నియోజకవర్గంతో ప్రారంభమైన ఈ సేవలను, రెండో దశలో చిత్తూరు జిల్లా మొత్తానికీ, మూడో దశలో రాష్ట్రవ్యాప్తంగా అమలు చేయాలని ప్రభుత్వం ప్లాన్ చేస్తోంది. ఈ కార్యక్రమంతో ప్రజారోగ్య వ్యవస్థలో పారదర్శకత, జవాబుదారీతనం పెరుగుతాయని అధికారులు భావిస్తున్నారు.టాటా గ్రూప్ సంస్థ సామాజికసేవా కార్యక్రమాల పరంపరలో భాగంగా ప్రభుత్వ వైద్యరంగ వ్యవస్థల సమన్వయంతో వాటిపై ఆధారపడిన ప్రజలకు అత్యాధునిక వైద్యసేవలను ఆన్‌లైన్ ద్వారా అందించే మహోన్నత లక్ష్యంతో 2018లో కర్ణాటకలోని కోలార్ డిజిటల్ నెర్వ్ సెంటర్ (డింక్) తొలిసారిగా ప్రారంభించింది. డిజిటల్ నెర్వ్ సెంటర్ తన పరిధిలోని ప్రభుత్వ వైద్యశాలలతో అనుసంధానంగా ఉండటంతో పాటు, ఆ ప్రాంత ప్రజల సంరక్షణని పర్యవేక్షిస్తూ, అత్యవసర వైద్య సేవలను ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ పద్ధతిలో అందచేస్తుంది.రోగుల వివరాలన్నీ డిజిటలైజ్: ఈ క్రమంలోనే ఆ కేంద్రం పరిధిలోని ప్రతి కుటుంబానికి సంబంధించిన ఆరోగ్యపరమైన స్థితిగతులను, వాటి వివరాలను ఆ కేంద్రంలో డిజిటలైజ్ చేసి, ఎప్పటికప్పుడు వారి పరిస్థితులను మోనిటర్ చేసి వారి అవసరాన్ని బట్టి నైపుణ్య వైద్య సేవలను అందిస్తుంది. ముందుగా పీహెచ్‌సీలకు వచ్చే రోగుల వివరాలన్నింటినీ డిజిటలైజ్ చేస్తారు. ఆరోగ్య సమస్య, చికిత్స చేసిన వైద్యుడి పేరు, వాడిన, వాడుతున్న ఔషధాల వివరాలు కంప్యూటర్‌లో నమోదు చేస్తారు. దానికో యూజర్ ఐడీ, పాస్‌వర్డ్ కేటాయించి రోగికి ఇస్తారు. భవిష్యత్తులో ఆ వ్యక్తి వేరే ఏదైనా ఆసుపత్రికెళ్లినా తన ఐడీ వైద్యుడికి చెబితే చాలు. వైద్యుడు ఆ వ్యక్తి ఆరోగ్య సమాచారం తెలుసుకొని మెరుగైన చికిత్స అందిస్తారు.ఒక్కసారి వివరాలు డిజిటల్ అయితే నెర్వ్ కేంద్రం ద్వారా ఎక్కడున్నా వైద్యుల సూచనలు రోగులు పొందొచ్చు. గర్భిణులు, బాలింతల సేవలపై ఈ డిజిటల్ నెర్వ్ సెంటర్ ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎంలను అప్రమత్తం చేస్తుంది. నెర్వ్ కేంద్రాల్లో వైద్యులు, ఏఎన్ఎంలు నిత్యం అందుబాటులో ఉంటారు. ఇందులో కేంద్ర ప్రభుత్వం రూపొందించిన ఆయుష్మాన్ భారత్ హెల్త్ కార్డులు కీలకపాత్రను పోషిస్తాయి.గత ఏడాది డిసెంబర్ 17న కర్ణాటకలోని టాటా డిజిటల్ నెర్వ్ సెంటర్?కు వెళ్లిన రాష్ట్ర మంత్రులు నారా లోకేశ్?, సత్యకుమార్ పరిశీలించి సంబంధిత వివరాలను సేకరించారు. పలురకాల వైద్యసేవా పరమైన ప్రత్యేకతలు ఉన్న డిజిటల్ నెర్వ్ సెంటర్ ఏర్పాటుకు ముఖ్యమంత్రి చంద్రబాబు చూపిన చొరవతో టాటా సంస్థ ఆయన ప్రాతినిధ్యం వహిస్తున్న కుప్పం నియోజకవర్గాన్ని పైలట్? ప్రాజెక్టుగా ఎంపిక చేసుకుంది.ప్రభుత్వ వైద్య ఆరోగ్య శాఖ సమన్వయంతో నియోజకవర్గ పరిధిలోని 13 ప్రాథమిక వైద్య శాలలకు అనుసంధానంగా ఆ సెంటర్ పనిచేయనుంది. రోగులందరికీ ఆభా కార్డులు ఇప్పించడం, వాటి ద్వారా వారి ఆరోగ్య చరిత్రలను సేకరించి సెంటర్లో నమోదు చేయడంతో పాటు వారికి ప్రాథమిక పరీక్షలు నిర్వహించడం నుంచి భవిష్యత్తులో వారికి అవసరమైన వైద్యపరమైన సేవలనందించడం వంటి కార్యక్రమాలను చేస్తుంది.వీడియో కాల్ ద్వారా వైద్యులతో మాట్లాడొచ్చు: ఇప్పటివరకు దేశవ్యాప్తంగా 30.90 లక్షల మంది డిజిటల్ నెర్వ్ కేంద్రం సాయం పొందారు. రోగి మారుమూల ప్రాంతంలో ఉన్నా వీడియో కాల్ ద్వారా వైద్యులతో మాట్లాడుతున్నారు. 1.17 లక్షల మంది వర్చువల్ పద్ధతిలో వైద్యుల సూచనలు, తీసుకున్నారు. నెర్వ్ సెంటర్?కి కాల్ చేసి రోగి ఐడీ చెప్పగానే వైద్యులు వివరాలు పరిశీలించి, సమస్య తెలుసుకొని సూచనలు అందజేస్తున్నారు. కర్ణాటకలోని కోలారు జిల్లా, హిమాచల్‌ప్రదేశ్‌లోని బిలాస్‌పురంలతో పాటు చెన్నై, కోల్‌కతా, గువాహటిలోనూ ఈ సేవలు అందుబాటులో ఉన్నాయి.

# రాయచోటిలో ఉగ్రవాదులు అరెస్ట్

ఈ ప్రాంతంలోనే వివాహం చేసుకున్నాడని వివరించారు. అయితే వీరిద్దరి భార్యలను అనుమానాస్పద రీతిలో అరెస్టు చేశామని తెలిపారు. అదీకాక.. ఈ ఇద్దరు ఉగ్రవాదులు టెక్నికల్ ఎక్స్‌పర్ట్స్ అని చెప్పారు. ఆ క్రమంలోనే వీరి నివాసాల్లో మందు గుండు సామగ్రి దొరికిందన్నారు. స్థానికంగా దొరికే వస్తువులతోనే వీరు బాంబులు తయారు చేస్తున్నట్లు గుర్తించామని పేర్కొన్నారు.వీరు రాయచోటిలో స్థిరపడిన అనంతరం 2013లో కర్ణాటకలోని మల్లేశ్వరంలో బాంబు పేలుళ్ల ఘటనలో ఈ ఉగ్రవాదుల హస్తం ఉందని స్పష్టం చేశారు. అంతేకాకుండా.. ఈ ఉగ్రవాదుల వద్ద దేశంలోని మూడు ప్రధాన నగరాలకు చెందిన మ్యాప్ ఉందని చెప్పారు. ఇక రైల్వే నెట్ వర్క్ సైతం ఈ ఉగ్రవాదుల వద్ద లభ్యమైందన్నారు. దక్షిణ భారతదేశంలో ఆలూమా అనే ఉగ్రవాద సంస్థలో వీరిద్దరు కీలక వ్యక్తులుగా ఉన్నారన్నారు. వీరిద్దరిపై లోతుగా విచారణ జరుపుతామని జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు వెల్లడించారు.

# జీతాల్లో హైదరాబాద్‌దే అగ్రస్థానం

'పేమ్యాప్ సర్వే'లో ఈ ఆసక్తికర విషయాలు వెల్లడయ్యాయి.దేశవ్యాప్తంగా 1,311 యాజమాన్యాలు, 2,531 మంది ఉద్యోగుల నుంచి సేకరించిన అభిప్రాయాలతో ఈ నివేదికను రూపొందించారు. కరోనా అనంతర ఆర్థిక వ్యవస్థలో జీతాల ప్రమాణాలు, రంగాల వారీగా ధోరణులు, ఉద్యోగుల మనోభావాలను అర్థం చేసుకోవడమే ఈ సర్వే ముఖ్య ఉద్దేశం.

**ఫ్రెషర్లకు చెన్నై.. అనుభవజ్ఞులకు హైదరాబాద్!**

ఈ సర్వే ప్రకారం, ఉద్యోగ జీవితాన్ని ఇప్పుడే ప్రారంభిస్తున్న ఫ్రెషర్లకు (0-2 ఏళ్ల అనుభవం) చెన్నై నగరం అత్యుత్తమ గమ్యస్థానంగా నిలుస్తోంది. ఇక్కడ అన్ని రంగాల్లో కలిపి ఫ్రెషర్లు నెలకు సగటున రూ. 30,100 జీతం అందుకుంటున్నారు. మరోవైపు, మధ్యస్థాయి, సీనియర్ స్థాయి (5-8 ఏళ్ల అనుభవం) ఉద్యోగులకు అత్యధిక వేతనాలు అందించడంలో హైదరాబాద్ నగరం అగ్రస్థానంలో ఉంది. ఇక్కడ అనుభవజ్ఞులు నెలకు రూ. 69,700 వరకు సంపాదిస్తున్నారని నివేదిక స్పష్టం చేసింది. ఈ పరిణామం, కెరీర్‌లో ఉన్నత స్థాయికి వెళ్లాలనుకునే వారికి హైదరాబాద్ ఒక ఆకర్షణీయమైన కేంద్రంగా మారుతోందని సూచిస్తోంది.

**మారుతున్న ఉద్యోగ సమీకరణాలు**

గత ఏడాది కాలంలో దేశవ్యాప్తంగా ఉద్యోగుల జీతాలు సగటున 15 శాతం పెరిగినప్పటికీ, ఈ వృద్ధి సంప్రదాయ ఆర్థిక కేంద్రాలకే పరిమితం కాలేదని నివేదిక పేర్కొంది. "జీతాల విషయంలో సమీకరణాలు వేగంగా మారుతున్నాయి. ఉద్యోగులు ఇప్పుడు జీవన వ్యయంతో పాటు కెరీర్ అవకాశాలకు అనుగుణంగా జీతాలు లభించే నగరాలకే ప్రాధాన్యత ఇస్తున్నారు. మా డేటా ప్రకారం, అవకాశాలు ఇకపై కేవలం పెద్ద మెట్రో నగరాలకే పరిమితం కాలేదు, అవి ఇతర నగరాలకు కూడా విస్తరిస్తున్నాయి," అని ఇండీడ్ ఇండియా సేల్స్ హెడ్ శశి కుమార్ వివరించారు.

**ఖరీదైన నగరాలు.. తక్కువ సంతృప్తి**

సర్వేలో పాల్గొన్న వారిలో 69 శాతం మంది ఉద్యోగులు తాము నివసిస్తున్న నగరాల్లో జీవన వ్యయానికి తగినట్లుగా తమ ఆదాయం లేదని అభిప్రాయపడ్డారు. ముఖ్యంగా ఢిల్లీ (96%), ముంబై (95%), పుణె (94%), బెంగళూరు (93%) వంటి ఖరీదైన మెట్రో నగరాల్లో ఈ అసంతృప్తి అత్యధికంగా ఉంది. దీనికి విరుద్ధంగా చెన్నై, హైదరాబాద్, అహ్మదాబాద్, కోల్‌కతా వంటి నగరాలు తక్కువ ఖర్చుతో కూడుకున్నవిగా ఉండటంతో, ఉద్యోగులకు ఆర్థికంగా కొంత వెసులుబాటు లభిస్తున్నట్లు తెలుస్తోంది.

**ఐటీ రంగం హవా**

రంగాల వారీగా చూస్తే, అన్ని స్థాయిల అనుభవజ్ఞులకు అధిక జీతాలు అందించడంలో ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ (ఐటీ/ఐటీఈఎస్) రంగం తన ఆధిపత్యాన్ని కొనసాగిస్తోంది. డిజిటల్, ఏఐ ఆధారిత నైపుణ్యాలకు పెరుగుతున్న డిమాండే ఇందుకు ప్రధాన కారణం. ఈ రంగంలో సాఫ్ట్‌వేర్ డెవలప్‌మెంట్ నుంచి హెచ్‌ఆర్ ఇంజనీర్ల వరకు వివిధ హోదాల్లోని ఫ్రెషర్లు సగటున రూ. 25,000 నుంచి రూ. 30,500 మధ్య జీతం పొందుతున్నట్లు నివేదిక పేర్కొంది.

ప్రోత్సహిస్తుందని తెలిపారు. 'ప్రజాస్వామ్యం కేవలం ఒక వ్యవస్థ కాదు. అది మా ప్రాథమిక విలువల్లో ఒక భాగం. వివిధ రాష్ట్రాలను 20 విభిన్న పార్టీలు పాలిస్తున్నాయి. 22 అధికారిక భాషలు, వేలాది మాండలికాలు ఉన్నాయి. భారత్?కు వచ్చిన వారందరినీ మా దేశ ప్రజలు ఆత్మీయంగా స్వాగతించడానికి అదే కారణం. ఇదే స్ఫూర్తి వల్లే భారతీయులు ఎక్కడికి వెళ్లినా సులభంగా కలిసిపోతారు'అని ప్రధాని మోదీ చెప్పారు. ప్రధాని మోదీ ప్రసంగం తర్వాత ఘనా పార్లమెంటే స్పీకర్ అల్బన్ కింగ్స్‌ఫోర్డ్ సుమనా బాగ్బిన్ కూడా మోదీ చెప్పిన 2,500 రాజకీయ పార్టీలు అనే పదాన్ని రిపీట్ చేశారు. మోదీతో సహా పార్లమెంట్‌లో ఉన్న అందరూ మళ్లీ నవ్వారు.

# భారత్‌లో 2,500 రాజకీయ పార్టీలు ఉన్నాయ్

ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశమైన భారత్ ప్రపంచానికి బలమైన స్తంభంలాంటిదని మోదీ చెప్పారు. మారుతున్న పరిస్థితుల నేపథ్యంలో ప్రపంచ పాలనలో విశ్వసనీయమైన, ప్రభావవంతమైన సంస్కరణల కోసం పిలుపునిచ్చారు. సాంకేతిక పరిజ్ఞానంలో విప్లవం, గ్లోబల్ సౌత్ ఎదుగుదల, మారుతున్న జనాభా, ప్రపంచ వేగం ,స్థాయికి దోహదం చేస్తున్నాయని చెప్పారు. స్థిరమైన రాజకీయ వ్యవస్థ, మంచి పాలన కారణంగా త్వరలోనే భారత్ మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరిస్తుందని ప్రధాని మోదీ ఆశాభావం వ్యక్తం చేశారు. భారత ప్రజలు శాంతి, భద్రత, అభివృద్ధిపై తమ విశ్వాసాన్ని తిరిగి ఉంచారని పేర్కొన్నారు. గత ఏడాది వరుసగా మూడోసారి ఒకే ప్రభుత్వాన్ని తిరిగి ఎన్నుకున్నారని తెలిపారు.రెండురోజుల పర్యటనలో భాగంగా ప్రధాని మోదీని 'ది ఆఫీసర్ ఆఫ్ ది ఆర్డర్ ఆఫ్ ది స్టార్ ఆఫ్ ఘనా' అవార్డుతో ఆ దేశం సత్కరించింది. రాజధాని అక్రాలో జరిగిన కార్యక్రమంలో ఆ దేశ అధ్యక్షుడు జాన్ డ్రమానీ, ప్రధాని మోదీకి ఈ అవార్డును అందజేశారు. అనంతరం మోదీ మాట్లాడుతూ, 140 కోట్ల మంది భారతీయుల తరఫున ఈ అవార్డును స్వీకరిస్తున్నట్లు పేర్కొన్నారు. ఐదు దేశాల పర్యటనలో భాగంగా ఘనా తర్వాత గురువారం ట్రినిడాడ్ అండ్ టొబాగోకు వెళ్లారు. ఆ తర్వాత అర్జెంటీనా, బ్రెజిల్, నమీబియా దేశాల్లోనూ పర్యటించనున్నారు.

# కొవిడ్ వ్యాక్సిన్లతో ఆకస్మిక మరణాలపై ఎయిమ్స్ క్లారిటీ




## మొదటిపేజీ తరువాయి

అనే కోణంలో అధ్యయనం చేయగా ఎలాంటి సంబంధం లేదని తేలింది."

**కరణ్ మదన్, ఎయిమ్స్ వైద్యులుస్పందించిన సీరమ్ ఇన్స్టిట్యూట్**

కొవిషీల్డ్ వ్యాక్సిన్?ను ఉత్పత్తి చేసిన సీరమ్? ఇన్స్?ట్యిటూట్? ఆఫ్ ఇండియా సంస్థ సైతం ఈ అంశంపై స్పందించింది. భారత ప్రభుత్వానికి చెందిన %×జవీ=%, ఎయిమ్స్? లాంటి దిగ్గజ ఆరోగ్య సంస్థలు ఈ మరణాలకు సంబంధం లేదని చెప్పినట్లు పేర్కొంది. కేంద్ర ఆరోగ్య శాఖ సహకారంతో సురక్షితంగా, శాస్త్రీయంగా రూపొందించినట్లు తెలిపింది.

**సిద్ధరామయ్యపై బయోకాన్ ఎండీ ఫైర్**

మరోవైపు సిద్ధరామయ్య వ్యాఖ్యలపై బయోకాన్ చీఫ్ కిరణ్ మంజుదార్ షా స్పందించారు. సిద్ధరామయ్య అనుమానాలను తోసిపుచ్చిన ఆమె, సీఎం వ్యాఖ్యలు తప్పుదోవ పట్టించేవిగా ఉన్నాయని చెప్పారు. ఈ మేరకు ఎక్స్?లో పోస్ట్ చేశారు. 'భారత్‌లో అభివృద్ధి చేసిన కొవిడ్-19 వ్యాక్సిన్‌లు అత్యవసర వినియోగ అధికార చట్టం కింద ఆమోదించారు. ఇది ప్రపంచ ప్రమాణాలకు అనుగుణంగానే తయారైంది. ఈ వ్యాక్సిన్‌లపై తప్పుడు సమాచారాన్ని ప్రచారం చేయవద్దు. ఇవి లక్షల మంది ప్రాణాలను రక్షించాయి. ప్రజలపై దుష్ప్రరిణామాలు సంభవించిన కేసులు చాలా అరుదుగా జరిగాయి. ఈ టీకాలపై నిందలు మానేసి దాని అభివృద్ధి వెనక ఉన్న సైన్స్‌ను గుర్తించడం చాలా ముఖ్యం' అని ఆమె రాసుకొచ్చారు.

**కేంద్ర వైద్య ఆరోగ్యశాఖ స్పష్టత**

కర్ణాటక సీఎం సిద్ధరామయ్య వ్యాఖ్యల నేపథ్యంలో బుధవారం కేంద్ర వైద్య ఆరోగ్యశాఖ స్పష్టతను ఇచ్చింది. యువత ఆకస్మిక మరణాలకు జీవనశైలి, ముందస్తు ఆరోగ్య సమస్యలే కారణం తప్ప, కొవిడ్ వ్యాక్సిన్ కాదని క్లారిటీ ఇచ్చింది. భారతీయ వైద్య పరిశోధన మండలి (ఐసీఎంఆర్), దిల్లీ ఎయిమ్స్ నిర్వహించిన అధ్యయనాల్లో ఈ విషయం తేలిందని వెల్లడించింది. దేశీయంగా తయారైన కొవిడ్ వ్యాక్సిన్లు సురక్షితంగా, సమర్థంగా పనిచేస్తున్నాయన్నారు. తీవ్ర దుష్ప్రరిణామాలు సంభవించిన ఉదంతాలు అత్యంత అరుదుగా కనిపించాయని ఐసీఎంఆర్, జాతీయ రోగ నియంత్రణ కేంద్రం (ఎన్‌సీడీసీ) అధ్యయనాలు తేలినట్లు వెల్లడించింది.

**అసలు సిద్ధరామయ్య ఏం అన్నారు?**

గత నెలలోనే కర్ణాటకలోని హసన్ జిల్లాలో గుండెపోటుతో దాదాపు 20 మందికి పైగా మరణించడంపై సీఎం సిద్ధరామయ్య ఆందోళన వ్యక్తంచేశారు. ఈ మరణాలకు కచ్చితమైన కారణాన్ని గుర్తించి పరిష్కారాలు కనుగొనేందుకు ఒక కమిటీని ఏర్పాటు చేసినట్లు ప్రకటించారు. డాక్టర్? రవీంద్ర నాథ్ నేతృత్వంలోని కమిటీని పది రోజుల్లో దీనిపై నివేదిక సమర్పించాలని ఆదేశించారు. కొవిడ్ వ్యాక్సిన్లను ప్రజలకు తొందరపాటుగా ఆమోదించడం, పంపిణీ చేయడం కూడా మరణాలకు కారణం కావొచ్చని అనుమానాన్ని వ్యక్తంచేశారు. ఇటీవల పలు అధ్యయనాలు ఈ వ్యాక్సిన్లతో గుండెపోటు పెరుగుదలకు కారణం అవుతాయని వెల్లడించాయని గుర్తు చేశారు. దీనిపై కూడా సమగ్ర అధ్యయనం చేయాలని కమిటీని ఆదేశించినట్లు చెప్పారు.

# "అమర్‌నాథ్" యాత్ర షురూ!



## మొదటిపేజీ తరువాయి

భక్తి పాటలతో మార్మోగింది. మంచు నుంచి శివలింగం ఏర్పడినందున దీనిని బాబా బర్ఫానీ అని కూడా పిలుస్తారు.రెండో బ్యాచ్‌లో భాగంగా 5,200 మంది యాత్రికులు బేస్ క్యాంపు నుంచి అమర్‌నాథ్ క్షేత్రానికి పయనమైనట్టు అధికారులు తెలిపారు. అమర్?నాథ్ యాత్ర అధికారికంగా జులై 3న ప్రారంభమైంది. 38 రోజుల పాటు జరిగే ఈ యాత్ర ఆగస్టు 9న ముగియనుంది. ఈ యాత్రకు సంబంధించి అన్ని ఏర్పాట్లను శ్రీ అమర్?నాథ్ పుణ్యక్షేత్ర బోర్డ్ చూసుకుంది. మంచు రూపంలోని శివయ్యను జీవిత కాలంలో ఒక్కసారి దర్శించిన పుణ్యఫలం లభిస్తుందని భక్తుల విశ్వాసం. అందుకే ఎంత కష్టమైన ఈ యాత్రను చేయడానికి సిద్ధపడతారు. కొండలు కోనలు దాటుకుంటూ ముందు సాగుతుంటారు.ఇక ఈ ఏడాది సుమారు 5 లక్షలకు పైగా యాత్రికులు పాల్గొంటారని అధికారులు అంచనా వేస్తున్నారు. అందుకు తగ్గట్టుగా యాత్రికుల సౌకర్యార్థం వారు వెళ్లే మార్గాల్లో వైద్య సౌకర్యాలు, ఆహారం, వసతితోపాటు వారి భద్రతా దృష్ట్యా సీసీటీవీ, డ్రోన్ నిఘాతో పాటు హెల్ప్ డెస్క్‌లను అధికారులు ఏర్పాటు చేశారు. మరోవైపు ఉగ్రదాడుల హెచ్చరికల నేపథ్యంలో స్థానిక బలగాలతో పాటు కేంద్ర మిలిటరీ దళాలను మోహరించారు. పహల్గాంలో ఏప్రిల్ 22న పర్యటకులపై ఉగ్రవాద దాడి తర్వాత భద్రతా కారణాల దృష్ట్యా పహల్గాంతో పాటు బల్తాల్ మార్గాలను నో-ఫ్లై జోన్‌గా ప్రకటించారు. జమ్ము నుంచి బాల్తాల్?, పహల్గాంలోని బేస్ క్యాంపులకు యాత్రికుల కోసం ప్రభుత్వం ఉచిత బస్సు సర్వీస్?లోతోపాటు ఇతర లాజిస్టికల్ ఏర్పాట్లు చేశారు.

# జగన్‌ను కలిసిన వల్లభనేని వంశీ



## మొదటిపేజీ తరువాయి

గన్నవరం మాజీ ఎమ్మెల్యే, వైసీపీ నేత వల్లభనేని వంశీ ఈ రోజు ఆ పార్టీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్‌ను కలిశారు. సుమారు 140 రోజుల పాటు జైలు జీవితం గడిపి బుధవారం విడుదలైన ఆయన, మరుసటి రోజే జగన్‌తో భేటీ కావడం ప్రాధాన్యం సంతరించుకుంది.తన సతీమణి పంకజశ్రీతో కలిసి జగన్ నివాసానికి వెళ్లిన వంశీ, కష్టకాలంలో తనకు, తన కుటుంబానికి అండగా నిలిచినందుకు అధినేతకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా జగన్.. వంశీ ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని, ధైర్యం చెప్పారు. జైలులో ఉన్న సమయంలో వంశీ అనారోగ్యానికి గురైనట్లు సమాచారం.కాగా, కూటమి ప్రభుత్వం తమపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతోందని వైసీపీ ఆరోపిస్తున్న విషయం తెలిసిందే. ఇందులో భాగంగానే వంశీపై మొత్తం 11 కేసులు నమోదు చేసి వేధించారని ఆ పార్టీ నేతలు విమర్శిస్తున్నారు. ఈ కేసుల కారణంగానే ఆయన సుమారు నాలుగున్నర నెలల పాటు విజయవాడ జైలులో ఉండాల్సి వచ్చిందని వారు దుయ్యబడుతున్నారు.వంశీకి న్యాయస్థానంలో బెయిల్ లభించినా, దానిని రద్దు చేయాలని ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించింది. అయితే, సర్వోన్నత న్యాయస్థానంలో ఊరట లభించడంతో ఆయన బుధవారం జైలు నుంచి విడుదలయ్యారు.

# పెట్టుబడులకు కేంద్రంగా తెలంగాణ



## మొదటిపేజీ తరువాయి

ప్రకటించారు.రాబోయే వందేళ్ల అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఈ విజన్ డాక్యుమెంట్‌ను రూపొందిస్తున్నామన్నారు. మహేశ్వరంలో ఫోర్త్ సిటీ భారత్ ఫ్యూచర్ సిటీని నిర్మించబోతున్నామని పేర్కొన్నారు.ప్రభుత్వాలు మారినా మన పారిశ్రామిక పాలసీలు మార్చలేదని గుర్తు చేశారు. పెట్టుబడులకు మెరుగైన అవకాశాలు కల్పిస్తూ ముందుకు వెళుతున్నామని వివరించారు. పెట్టుబడులను ఆకర్షించడమే కాదు.. వారికి లాభాలు చేకూరేలా రాష్ట్ర ప్రభుత్వం సహకరిస్తుందని పేర్కొన్నారు. తెలంగాణ ప్రభుత్వంపై నమ్మకం ఉంచి యూనిట్ ఏర్పాటు చేసిన మలబార్ గ్రూప్‌నకు ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి అభినందనలు తెలిపారు.

**హైదరాబాద్ చేరుకున్న ఏఐసీసీ చీఫ్..**

తెలంగాణ రాష్ట్ర పర్యటనలో భాగంగా ఏఐసీసీ చీఫ్ మల్లికార్జున ఖర్గే గురువారం సాయంత్రం హైదరాబాద్ చేరుకున్నారు. శంషాబాద్ ఎయిర్‌పోర్ట్‌లో దిగిన ఆయనకు సీఎం రేవంత్ రెడ్డితోపాటు మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు స్వాగతం పలికారు. అనంతరం నగరంలోని తాజ్ కృష్ణ హోటల్‌కు ఖర్గే చేరుకున్నారు.అయితే మంత్రి పదవి ఆశించి భంగపడ్డ పలువురు ఎమ్మెల్యేలతో ఖర్గే భేటీ కానున్నారు. అందుకోసం వారికి ఖర్గే అపాయింట్‌మెంట్ ఇచ్చారు. కాగా, ఆది శ్రీనివాస్, బాలు నాయక్, మల్‌రెడ్డి రంగారెడ్డి, ప్రేమ్ సాగర్ రావు, సుదర్శన్ రెడ్డి, తదితరులు ఇప్పటికే తాజ్ కృష్ణా హోటల్‌కు చేరుకున్నారు. అలాగే తెలంగాణ విద్యా కమిషన్ ఛైర్మన్ ఆకునూరి మురళీ, అగ్రికల్చర్ యూనివర్సిటీ వీసీ అల్దాస్ జానయ్య సైతం ఖార్గేతో భేటీ కానున్నారు.జులై 4వ తేదీన నగరంలోని ఎల్బీ స్టేడియంలో పార్టీ కార్యకర్తలతో భారీ సభ జరగనుంది. ఈ సభకు మల్లికార్జున ఖర్గే ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు. ఆ సందర్భంగా పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేసేందుకు క్యాడర్‌కు ఆయన దిశానిర్దేశం చేయనున్నారు. రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి భారీగా కేడర్‌ను ఈ సభకు తరలించేందుకు ఇప్పటికే ఏర్పాట్లు పూర్తి చేశారు. మరోవైపు శుక్రవారం జరగనున్న ఈ సభకు ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసింది.

# ఏఐసీసీ ఇన్‌చార్జ్ మీనాక్షి నటరాజన్‌తో మంత్రి కొండా సురేఖ, మురళి భేటీ

## మొదటిపేజీ తరువాయి



తెలంగాణ కాంగ్రెస్‌లో, ముఖ్యంగా ఉమ్మడి వరంగల్ జిల్లాలో రాజుకున్న వర్గపోరు ఇప్పుడు హైకమాండ్ వద్దకు చేరింది. రాష్ట్ర మంత్రి కొండా సురేఖ, ఆమె భర్త, కాంగ్రెస్ నేత కొండా మురళి గురువారం హైదరాబాద్‌లో ఏఐసీసీ తెలంగాణ ఇన్‌చార్జ్ మీనాక్షి నటరాజన్‌తో సమావేశమయ్యారు. జిల్లాలో పార్టీలో జరుగుతున్న అంతర్గత పరిణామాలపై వారు తమ వాదనలతో కూడిన ఒక నివేదికను ఆమెకు అందజేశారు. ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే హైదరాబాద్ పర్యటనకు ఒక రోజు ముందు ఈ భేటీ జరగడం రాజకీయంగా ప్రాధాన్యం సంతరించుకుంది.సమావేశం అనంతరం కొండా సురేఖ మీడియాతో మాట్లాడుతూ, మంత్రిగా తాను తన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తిస్తున్నానని, ఎలాంటి తప్పు చేయలేదని స్పష్టం చేశారు. తన మంత్రిత్వ శాఖకు సంబంధించిన ఫైళ్లను ఎవరైనా పరిశీలించుకోవచ్చని అన్నారు. తమ కుమార్తె సుశ్మిత రాజకీయ భవిష్యత్తుపై వస్తున్న వార్తలపై స్పందిస్తూ, తన భవిష్యత్తును నిర్మించుకునే హక్కు సుశ్మితకు ఉందని ఆమెను సమర్థించారు.కొండా మురళి మాట్లాడుతూ, తాను బీసీల ప్రతినిధినని, ప్రజల మద్దతు తనకే ఉందని అన్నారు. "నేను ఎవరికీ భయపడను, నాపై ఎన్ని కేసులు పెట్టినా భయపడలేదు" అని ఆయన వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతం కావాలని, రాహుల్ గాంధీ ప్రధాని కావాలని కోరుకుంటున్నట్లు తెలిపారు.ఇటీవల కొండా మురళి వరంగల్ జిల్లాకు చెందిన పలువురు కాంగ్రెస్ ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఇతర నేతలపై చేసిన వ్యాఖ్యలు పార్టీలో తీవ్ర దుమారం రేపాయి. దీంతో పలువురు నేతలు టీపీసీసీ క్రమశిక్షణ కమిటీకి ఫిర్యాదు చేశారు. కమిటీ ముందు హాజరై వివరణ ఇచ్చినప్పటికీ, ఆయనకు షోకాజ్ నోటీసు జారీ అయింది. అయినప్పటికీ, బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లోకి వచ్చిన ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, రేవూరి ప్రకాశ్ రెడ్డి, ఎంపీ కడియం కావ్య తమ పదవులకు రాజీనామా చేయాలని మురళి డిమాండ్ చేశారు. వరంగల్ ఇన్‌చార్జ్ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తన భార్య సురేఖ పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని కూడా మురళి ఆరోపించినట్లు సమాచారం. పరకాల నియోజకవర్గంలో తమ కుమార్తె సుశ్మితను పోటీకి దింపాలని కొండా దంపతులు భావిస్తుండటంతో, అక్కడి ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి వర్గంతో తరచూ ఘర్షణలు జరుగుతున్నాయి. ఈ పరిణామాల నేపథ్యంలో కొండా దంపతుల భేటీ చర్చనీయాంశంగా మారింది.

# 60 క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టివేత.....

## - ప్రభుత్వ రేషన్ బియ్యం ప్రజలకు అందకుండా పక్కా దారి పట్టిస్తే కఠిన చర్యలు తప్పవు.


## - అక్రమంగా నిల్వ ఉంచిన 60 క్వింటాళ్లు పిడిఎస్ రైస్ పట్టుకున్న టాస్క్ ఫోర్స్ పోలీసులు.




**వేములవాడ,జూలై 03 (తెలంగాణ సేన ప్రతినిధి - అనీష్) :** జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే ఐపిఎస్ ఆదేశాల మేరకు గురువారం ఎల్లారెడ్డిపేట మండలం గొల్లపల్లి గ్రామంలో బినవేని దేవయ్య అనే వ్యక్తి వివిధ ప్రాంతాల్లో తక్కువ ధరకు రేషన్ బియ్యం సేకరించి ఎక్కువ ధరకు అమ్మడానికి నిల్వ ఉంచడన్న సమాచారం మేరకు ఈరోజు జిల్లా టాస్క్ఫోర్స్ సిబ్బంది, ఎల్లారెడ్డిపేట పోలీసులు సంయుక్తంగా ఆకస్మిక దాడి చేసి 60 క్వింటాళ్లు స్వాధీనం చేసుకొని తదుపరి చర్యల నిమిత్తం దేవయ్య ను అక్రమంగా నిల్వ ఉంచిన 60 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని ఎల్లారెడ్డిపేట పోలీస్ స్టేషన్లో అప్పజెప్పడం జరిగిందన్నారు.ఈ సందర్భంగా టాస్క్ఫోర్స్ ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం పేదలకు అందిస్తున్న రేషన్ బియ్యం అక్రమ రవాణా చేస్తూ పేద ప్రజలకు అందకుండా పక్కదారి పట్టిస్తే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు నిరంతరం నిఘా పెడుతూ స్పెషల్ డ్రైవ్ లు చేస్తూ విస్తృత స్థాయిలో దాడులు నిర్వహిస్తున్నామని అన్నారు.ఈ దాడులలో టాస్క్ఫోర్స్ సిబ్బంది రాజేష్, తిరుపతి, శ్రీనివాస్,శివ పాల్గొన్నారు.

# అసాంఘిక కార్యకలాపాలకు కేంద్రంగా మారిన ప్రైవేట్ లాడ్జిపై పోలీసుల ఉక్కుపాదం....

## - శ్రీ రాజరాజేశ్వర లాడ్జిని సీజ్ చేసిన ఏఎస్పీ శేషాద్రిని రెడ్డి...


OFFICE OF THE MUNICIPAL COUNCIL, VEMULAWADA
DISTRICT:RAJANNA SIRCILLA

TO WHOMSOEVER IT MAY CONCERN

G1/DTF/820/MCV/2025. Dt: 03-07-2025

Sub: Vemulawada Municipality - Town Planning Section - representation from office of the Asst. Superintendent of police to seize the S R R private lodge situated at opposite Nandhishwara choultri Vemulawada town- Requested to make it convenient to attend – Regarding

Ref: 1.. A letter from office of the Asst. Superintendent of police Cr. No.49/2025
2.Cr. No.49/2025 U/s.137 (2), 64 (2) (m), 65 (1), 88 r/w 49 BNS & Sec.5 (1) r/w 6 (1), 17 of POCSO Act-2012 and Sections 3 (1) (w) (i), (ii), 3 (2) (V) of SC/STS (POA) Amendment Act-2015 of PS Rudrangi.
4. Letter addressed to District Task Force and Kothapalli Sai @ Sai Charan S/o Late Ashok 01-07-2025
-oo0oo-

With regard to the above subject and reference cited, Asst. Superintendent of police, Vemulawada has submitted a representation to Commissioner, Vemulawada Municipality stating that the accused Kothapalli Sai @ Sai Charan S/o Late Ashok, 23 yrs, Caste: Goud (BC-B), Occ: lease holder of Sri Rajarajeshwara Private lodge (S.R.R) at Vemulawada, native of H.No.3-10, Arepalli, (v) Kothapalli Mandal of Karimangar district, residing at H.No. 1-2-14/5, S.R.R private lodge, Jathara Ground area, Vemulawada Town & Mandal has been taken a building bearing house No. 1-2-14/5, from it's owner as lease basis situated at opposite Nandhishwara Choultri, Vemulawada town in the name and style of S.R.R private lodge. But the above said lease holder indulging unlawful and illegal activities by giving rooms to the minors, vagabonds and unknown persons without taking nor verifying their identity and not maintaining proper records, resulting a criminal case registered vide reference cited above and he was arrested on 30.05.2025 and presently lodged in district prison, Karimnagar.and further requested to seize the above said SRR private lodge Vemulawada town to curb illegal and unlawful offences.

Therefore, Letters had been addressed to District Task Force, Vemulawada i.e., Deputy Superintendent of Police, Vemulawada, the Revenue Division Officer, Vemulawada, to the District Fire Officer, Vemulawada,

**వేములవాడ,జూలై 03 (తెలంగాణ సేన ప్రతినిధి - అనీష్) :** వేములవాడ పట్టణంలోని జాతర గ్రౌండ్ సమీపంలో ఉన్న నందీశ్వర కాంప్లెక్స్ ఎదురుగా సాయి చరణ్ అనే వ్యక్తి నిర్వహిస్తున్న శ్రీ రాజరాజేశ్వర ప్రైవేట్ లాడ్జిపై పోలీసు శాఖ దృష్టి సారించింది. అసాంఘిక చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు కేంద్రంగా మారినట్టు సమాచారం రావడంతో అధికారులు దాడికి దిగారు.ఈ క్రమంలో గత కొద్ది రోజుల క్రితం తప్పుడు ధ్రువ పత్రాలు చూపి ఒక మైనర్ అమ్మాయిని అట్టి లాడ్జికి తీసుకురాగా అట్టి గుర్తింపు పత్రాలు సరిగా చూడకుండా వారికి రూమ్ కిరాయికి ఇవ్వగా తదుపరి ఇట్టి విషయంలో రుద్రంగి పోలీస్ స్టేషన్ నందు పోక్సో ఎస్సీ ఎస్టీ కేసు నమోదు అయినదని పై అధికారుల ఉత్తర్వుల మేరకు గురువారం లాడ్జిని సీజ్ చేసినట్లు ఏఎస్పీ శేషాద్రిని రెడ్డి తెలిపారు.గుర్తింపు పత్రాలు లేకుండా అధిక డబ్బులకు గదులు ఇవ్వడం,చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు అవకాశం కల్పించడం వంటి ఆరోపణలపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# రాజన్న ఆలయ ప్రాంగణంలో ఉన్న హజరత్ బాబా సమాధిని తొలగించాలి

## - రాజన్న భక్తుడు మారవేని రంజిత్ కుమార్




**వేములవాడ,జూలై 03 (తెలంగాణ సేన ప్రతినిధి - అనీష్) :** వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయం ప్రాంగణంలో గల హజరత్ బాబా సమాధిని తొలగించాలని మారవేని రంజిత్ కుమార్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ లకు రెజిస్టర్డ్ పోస్టు ద్వారా వినతిపత్రం పంపారు.ఈ సందర్భంగా రంజిత్ కుమార్ మాట్లాడుతూ, “పవిత్ర శివలింగంపై మూత్ర విసర్జన చేసిన హజరత్ బాబా సమాధిని దేవాలయ ప్రాంగణంలో ఉంచడం హిందూ ధర్మాన్ని కించపరచే చర్య. ఇది ఆలయ పవిత్రతకు మంగళంకరం” అని అన్నారు. ఇలాంటి వ్యక్తి సమాధి చుట్టూ మజార్ ధోరణిలో ప్రార్థనలు, మతపరమైన నినాదాలు జరుగుతుండటం ఆలయ ఆగమ నియమాలకు విరుద్ధమని, హిందూ భక్తుల మనోభావాలను దెబ్బతీసే విధంగా ఉందన్నారు. దేవాలయ ప్రాంగణంలో అప్రామాణిక నిర్మాణాలు మతసామరస్యాన్ని దెబ్బతీసే ప్రమాదం ఉందని హెచ్చరించారు. అలాగే, “ఖురాన్ ప్రకారమే అల్లా ఒక్కడే దేవుడని చెప్పబడిన తరుణంలో, ముస్లింలే ఇటువంటి మజార్ నిర్మాణాలను సమర్థించలేరని, కనుక మతాల మధ్య బాహ్య ఉద్రేకాలకు తావివ్వకుండా, మతాల గౌరవాన్ని పరిరక్షించే బాధ్యత ప్రభుత్వం తీసుకోవాలి అన్నారు. అలాగే, ఆలయ పరిసరాల్లో ఉన్న ఈ సమాధిని ఇతర అనుకూల ప్రదేశానికి తరలించి, ఆ ప్రాంతాన్ని పూర్తిగా హిందూ సంప్రదాయాలకు అనుగుణంగా తీర్చిదిద్దాలని ముఖ్యమంత్రి ని కోరారు. ఇది హిందూ భక్తుల మనోభావాలకు గౌరవం కల్పించడమే కాక, మతసామరస్యాన్ని పరిరక్షించే చర్య కూడా అవుతుందని స్పష్టం చేశారు.

# మహిళలు, విద్యార్థినిలు ఎలాంటి సమస్య ఉన్న నిర్భయంగా సంప్రదించండి....

## - ఎస్పీ మహేష్ బి.గితే





**రాజన్న సిరిసిల్ల,జూలై 03 (తెలంగాణ సేన ప్రతినిధి - అనీష్) :** విద్యార్థినులు,మహిళలు వేధింపులకు గురైనప్పుడు భయపడొద్దని, ధైర్యంగా ముందుకు వచ్చి ఫిర్యాదు చేస్తే నిందితులపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ మహేష్ బి.గితే గురువారం ఓ ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా ఎస్పీ మహేష్ బి. గితే మాట్లాడుతూ విద్యార్థినులు, మహిళలు అభద్రత బావనికి గురైనప్పుడు భయపడొద్దని,ధైర్యంగా ముందుకు వచ్చి షీ టీం కి ఫిర్యాదు చేస్తే నిందితులపై కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. జిల్లాలో మహిళల, విద్యార్థినిల రక్షణకై ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతోందని ప్రధానంగా మహిళలు,విద్యార్థినిలు అపరిచిత వ్యక్తులతో అప్రమత్తంగా ఉండాలని,మీ వ్యక్తిగత సమాచారాన్ని వారితో పంచుకోవద్దని అన్నారు. ముఖ్యంగా సామాజిక మాద్యమాల్లో పరిచమయమ్యే వ్యక్తులతో మరింత అప్రమత్తం వుండాలని సూచించారు.మహిళలు తాము పనిచేసే ప్రదేశాల్లోగాని, మరేక్కడైన లైంగిక వేధింపులకు గురౌవుతున్న, ర్యాగింగ్ లాంటి వేధింపులకు గురౌవుతున్న మహిళలు, విధ్యార్థునులు,బాలికలు మౌనంగా ఉండకుండా, ధైర్యంగా పిర్యాదు చేయాలని అన్నారు. ఎవరైనా ఆకతయులు మహిళలను,యువతులను వేధింపులకు గురిచేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.విద్యాసంస్థలల్లో ఎవరైనా వేధించిన, రోడ్డుపై వెళ్లేటప్పుడు,పని చేసే ప్రదేశాల్లో అవహేలనగా మాట్లాడిన ఉద్దేశపూర్వకంగా వెంబడించిన వెంటనేజిల్లా షీ టీమ్ నెంబర్ 8712656425 ఫిర్యాదు చేసినచో వారి మీద చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుంది అని తెలిపారు.

# భారతదేశం సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక.....

## - ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్




**వేములవాడ,జూలై 03 (తెలంగాణ సేన ప్రతినిధి - అనీష్) :** భారతదేశం సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక అని, హైందవ సంస్కృతిలోని వేదాలను ప్రపంచంలోని ఇతర దేశాలు ఆచరిస్తున్నాయని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. గురువారం శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలో శ్రీ రాజరాజేశ్వర వేద ఆగమ సంస్కృత విద్యాలయ ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో దేశా వ్యాప్తంగా మొట్టమొదటి సరిగా నిర్వహిస్తున్న శ్రీ పార్వతీ రాజరాజేశ్వర అఖిల భారత వేద శాస్త్ర స్మార్త ఆగమ విద్వత్ సదస్సు కోసం ముఖ్యఅతిథిలుగా హాజరైన రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, తుని పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ సచ్చిదానంద సరస్వతి స్వామి లు హాజరయ్యారు. శ్రీ రాజరాజేశ్వర స్వామి వారిని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా వేద పండిత విద్యార్థులకు నిర్వహించే చతుర్వేద స్మార్త పరీక్షలు తెలంగాణ రాష్ట్రంలో వేములవాడ లో ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు. తుని పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ సచ్చిదానంద సరస్వతి స్వామి వారికి ఈ ప్రాంత ప్రజల తరపున స్వాగతం పలుకుతున్నమని,ఈ రోజు సుదినంగా భావిస్తున్నామని అన్నారు. నాలుగు వేదాలు చదివే పాఠశాల ఒక్క వేములవాడ లో నే ఉందని,వేద పండితులకు జాతీయ స్థాయిలో నిర్వహించే పరీక్షలు శ్రీ రాజరాజేశ్వర స్వామి సన్నిధిలో నిర్వహించడం అభినందనీయమని అన్నారు.ఇదివరకు తిరుమల తిరుపతి లో నిర్వహించే పరీక్షలు, నేడు రాజన్న సన్నిధిలో నిర్వహించి వారికి పట్టాలు పంపిణీ చేయడం మన ప్రాంత అదృష్టం అని,ఇందుకు సహకరించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ కు ధన్యవాదాలు తెలిపారు.రాజన్న ఆశీస్సులతో దేవయాలయ విస్తరణ, అభివృద్ధి చేస్తున్నామని,ప్రజా ప్రభుత్వం ఆలయ అభివృద్ధికి మొదటి దశలో 150 కొట్లు కేటాయించడం జరిగిందని అన్నారు.స్వామి వారి ఆశీస్సులతో ప్రజలంతా ఆయురారోగ్యాలతో ఉండాలని అన్నారు వేలాదిగ వచ్చే భక్తులకు మెరుగైన వసతులు కల్పించడం కోసం కృషి చేస్తున్నామని,రాజన్న ఆలయాన్ని 4 ఎకరాల్లో విస్తరణ చేస్తున్నామని అన్నారు.ఇలాంటి సందర్భంలో జాతీయ స్థాయిలో నిర్వహించే వేద పరీక్షలు వేములవాడ రాజన్న సన్నిధిలో నిర్వహించడం శుభ సూచకమని, రాజన్న ఆలయానికి మరింత ప్రచారం లభిస్తుందని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా నిర్మిస్తున్న నాలుగు గోషాలలో ఒకటి వేములవాడలో నిర్మిస్తున్నామని అన్నారు.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలతో సువిశాలమైన గోశాల నిర్మాణానికి 40 ఎకరాల స్థల సేకరణ చేయడం జరిగిందని, త్వరలోనే అధునాతన గోశాల నిర్మాణం చేపడతమని అన్నారు. గత అసెంబ్లీ సమావేశంలో వేములవాడ లో వేద యూనివర్సిటీ ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నీ కోరడం జరిగిందని అన్నారు.శ్రీశ్రీశ్రీ సచ్చిదానంద సరస్వతి స్వామి మాట్లాడుతూ.. శ్రీ రాజరాజేశ్వర దేవస్థానం ప్రముఖ పుణ్య క్షేత్రంగా విరాజిల్లుతుందని,చాలా సార్లు స్వామి వారిని దర్శించుకువడం జరిగిందని అన్నారు. ఆలయానికి చాలా ప్రాచీన ప్రాముఖ్యత కలిగి ఉందని,ప్రభుత్వం తలపెట్టిన రాజన్న ఆలయ విస్తరణ ఎలాంటి ఆటంకం లేకుండా విప్ ఆది శ్రీనివాస్ నాయకత్వంలో జరగాలని ఆకాంక్షించారు. స్వామి వారి దర్శనం కోసం వచ్చే భక్తులకు మెరుగైన వసతులు,దర్శన భాగ్యం కల్పించే విధంగా చర్యలు తీసుకు%శీ%టున్నందుకు అభినందనలు తెలిపారు.

# ఆటో కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

## - బి ఆర్ టి యు జిల్లా అధ్యక్షులు వెంగళ శ్రీనివాస్

## - ఆటో కార్మికుల బిక్షటన

## - ప్లకార్డులతో నిరసన




**రాజన్న సిరిసిల్ల,జూలై 03 (తెలంగాణ సేన ప్రతినిధి - అనీష్) :** భారత రాష్ట్ర ట్రేడ్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు వెంగళ శ్రీనివాస్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో రావడానికి అడ్డగోలు హామీలు ఇచ్చి అరచేతులో వైకుంఠం చూపించి ఆటో కార్మికులను రోడ్డుపాలు చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. ఆటో కార్మికులకు కాంగ్రెస్ ప్రభుత్వం సంవత్సరానికి 12 వేల రూపాయలు ఇస్తామని హామీ ఇచ్చి రెండు సంవత్సరాలు గడిచిన ఇంతవరకు నెరవేర్చకపోవడం బాధాకరమన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆటో కార్మికులకు 24 వేల రూపాయలు బాకీ పడ్డదని అన్నారు. మహాలక్ష్మి పథకం ద్వారా ఆటో కార్మికులు జీవన ఉపాధి కోల్పోయి కుటుంబాన్ని పోషించుకోలేక ఇంటి కిరాయిలు కట్టలేక పిల్లల చదువులు చదివించుకోలేక ఆటో ఫైనాన్స్ కట్టుకోలేక ఆర్థిక ఇబ్బందులకు గురవుతూ అర్ధాకలితో అలమటిస్తూ కార్మికులు సతమతమవుతున్నారని అన్నారు. ఇప్పటికే తెలంగాణ రాష్ట్రంలో మహాలక్ష్మి పథకం వచ్చిన తర్వాత ఆటో కార్మికులు ఉపాధి కరువై దాదాపు 142 మంది ఆత్మహత్య చేసుకోవడం జరిగిందని అన్నారు. ఆత్మహత్య చేసుకున్న కుటుంబాలకు 25 లక్షల రూపాయలు పరిహారం అందించాలని డిమాండ్ చేశారు. ఆటో కార్మికుల సంక్షేమానికి 1000 కోట్లు కేటాయించి సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని అన్నారు.ఆటో కార్మికులకు 10 లక్షల ఇన్సూరెన్స్ సౌకర్యం ప్రభుత్వమే చెల్లించాలని అన్నారు. ఆటో కార్మికులకు హెల్త్ ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించి ఆదుకోవాలని అన్నారు. థర్డ్ పార్టీ ఇన్సూరెన్స్ సౌకర్యం ప్రభుత్వమే చెల్లించాలని అన్నారు. సంవత్సరానికి 12 వేల రూపాయలు కాకుండా ప్రతినెల 15 వేల రూపాయలు ఆర్థిక సహాయం ఆటో కార్మికులకు అందించాలని డిమాండ్ చేశారు. ఆటో కార్మికులకు బీ ఆర్ ఎస్ పార్టీ అండగా ఉంటుందని తెలిపారు. ఇప్పటికైనా ఆటో కార్మికుల సమస్యలు పరిష్కరించి అండగా నిలవాలని లేకపోతే పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో కనకం శ్రీనివాస్, సలీం, పులి నాగరాజు, గాండ్ల శ్రీనివాస్, చింత విక్కీ, మల్యాల దేవరాజ్, రేగుల రవి, ఆటో కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరా సౌర గిరిజల వికాస పథకాన్ని సమర్థవంతంగా అమలు చేయండి

## జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్



**నిర్మల్ /జూలై 03/తెలంగాణ సేన న్యూస్ :** జిల్లాలో ఇందిరా సౌర గిరిజల వికాస పథకంను విజయవంతంగా, పారదర్శకంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి (పీవో) కుష్బూ గుప్తా, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, పథకం కింద గిరిజనులు సాగు చేసుకుంటున్న పోడు భూములకు ఉచితంగా బోర్లు తవ్వించి, సోలార్ పంప్ సెట్లు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. దీని ద్వారా గిరిజన రైతులకు సాగునీటి సౌకర్యం లభించడంతో పాటు వ్యవసాయం అభివృద్ధి చెందుతుందని, వారి ఆర్థిక స్థితిగతులు మెరుగుపడతాయని చెప్పారు. గిరిజన గ్రామాల్లో వ్యవసాయ అవసరాల కోసం నీటి వనరుల అభివృద్ధికి ఈ పథకం ఎంతగానో తోడ్పడుతుందని, ప్రతి హాబిటేషన్కు తగిన మౌలిక సదుపాయాలు కల్పించేందుకు సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. పథకం అమలులో భాగంగా, మండల స్థాయిలో ఎంపీడీవో అధ్వర్యంలో 9 మంది సభ్యులతో కమిటీలు ఏర్పాటు చేయాలని, అలాగే నియమ నిబంధనలపై అధికారులు పూర్తి అవగాహన కలిగి ఉండేందుకు శిక్షణా కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ఐటిడిఏ పీవో కుష్బూ గుప్తా మాట్లాడుతూ, లబ్ధిదారుల ఎంపికను పారదర్శకంగా నిర్వహించాలని, కమిటీలు అర్హులను గుర్తించి వారికి తగిన పరికరాలు అందజేయాలన్నారు. సాగునీటి సదుపాయం కలిగిన రైతులు వాణిజ్య పంటలు, కూరగాయలు, ఆయిల్ పామ్ వంటి పంటలను సాగుచేసేలా ప్రోత్సహించాలన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, డీఎఫ్ఓ నాగిని భాను, జడ్పీ సీఈఓ గోవింద్, జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి అంబాజీ, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అంజిప్రసాద్, జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్, ఉద్యాన వన శాఖ అధికారి రమణ, ఎంపీడివో లు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# నిర్మల్ కలెక్టరేట్లో కనీస సౌకర్యాలు లేక..!

## ఫిర్యాదుదారుల అవస్థలు ...!!

## మూత్రశాలలకు తాళాలు.. తోపులాటలతో ప్రజల ఆగ్రహం



**నిర్మల్ /జూలై 03/తెలంగాణ సేన న్యూస్. :** నిర్మల్ జిల్లా కలెక్టరేట్లో వారానికి ఒకసారి నిర్వహించే ప్రజావాణి కార్యక్రమం అస్తవ్యస్తంగా తయారైంది. తమ సమస్యలను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చి పరిష్కారం పొందాలని ఆశించి వచ్చే సామాన్య ప్రజలు కనీస సౌకర్యాలు లేక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. అధికారుల నిర్లక్ష్యం, సరైన నిర్వహణ లేకపోవడం పట్ల ఫిర్యాదుదారులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ప్రజావాణికి హాజరయ్యే వారికి ప్రాథమిక సౌకర్యాలు కూడా అందుబాటులో ఉండటం లేదు. మరీ ముఖ్యంగా, అత్యవసర సమయాల్లో ఉపయోగించుకోవాల్సిన మూత్రశాలల గదులకు ఏకంగా తాళాలు వేసి ఉండటం పట్ల ప్రజల నుండి తీవ్ర నిరసన వ్యక్తమవుతోంది. ముఖ్యంగా వృద్ధులు, మహిళలు తీవ్ర అసౌకర్యానికి గురవుతూ బహిరంగ ప్రదేశాల్లో ఇబ్బందులు పడాల్సి వస్తోంది. ఇది ప్రజల ఆరోగ్యం, ఆత్మగౌరవానికి సంబంధించిన విషయమని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కలెక్టర్కు తమ ఫిర్యాదును అందజేయడానికి లోపలికి వెళ్లే క్రమంలో ఎలాంటి క్రమశిక్షణ పాటించడం లేదు. కనీసం ఒక వరుస క్రమాన్ని కూడా ఏర్పాటు చేయకపోవడంతో తోపులాటలు నిత్యకృత్యంగా మారాయి. బలహీనంగా ఉన్నవారు, అనారోగ్యంతో బాధపడుతున్నవారు ఈ తోపులాటల్లో ఇబ్బందులు పడుతున్నారు. గంటల తరబడి వేచి చూడాల్సి వచ్చినా, కూర్చోవడానికి కనీసం కుర్చీలు కూడా అందుబాటులో లేకపోవడం ఫిర్యాదుదారులను మరింత నిరాశకు గురిచేస్తోందని చాలామంది వాపోతున్నారు. ప్రజావాణి అంటే ప్రజల సమస్యలను ఆలకించి, వాటికి పరిష్కార మార్గాలు చూపాల్సిన ఒక వేదిక. కానీ నిర్మల్ కలెక్టరేట్లో మాత్రం ఫిర్యాదుదారులు తమ సమస్యలు చెప్పుకోవడానికంటే ముందు కనీస సౌకర్యాల కొరతతోనే సతమతమవుతున్నారు. అధికారుల తీరుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ, ఇకనైనా జిల్లా కలెక్టర్ ఈ సమస్యలపై తక్షణమే దృష్టి సారించాలని, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా తగిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేస్తున్నారు. ప్రజావాణిని నిజమైన ప్రజా వేదికగా మార్చాలని, అందుకు అవసరమైన అన్ని సౌకర్యాలను కల్పించాలని ప్రజలు కోరుతున్నారు

# ఈనెల 9న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయండి

## సిఐటియు జూబ్లీహిల్స్ జోన్ కన్వీనర్ జె స్వామి



**తెలంగాణ సేన న్యూస్** /జూబ్లీహిల్స్ కాంసెన్సీ :రహమత్ నగర్ డివిజన్ భవన నిర్మాణ కార్మిక సంఘం సిఐటియు కమిటీ ఆధ్వర్యంలో ఈ నెల 9న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని ఉదయం 9 గంటలకి ఎస్పిఆర్ హిల్స్ చౌరస్తాలో కరపత్రం రిలీజ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి సిఐటియు జూబ్లీహిల్స్ జోన్ కన్వీనర్ జె స్వామి హాజరై మాట్లాడుతూ కార్మిక వర్గం ఎన్నో పోరాటాల ద్వారా సాధించుకున్న 29 కార్మిక చట్టాలను కేంద్ర బిజెపి ప్రభుత్వం వాటిని రద్దుచేసి వాటి స్థానంలో నాలుగు లేబర్ కోడ్లను ముందుకు తెచ్చింది. పారిశ్రామిక సంబంధాల కోడ్ ద్వారా ఫిక్స్ టర్మ్ ఎంప్లాయిమెంట్ ను చట్టబద్ధం చేసి రెగ్యులర్ ఉద్యోగుల ఉద్యోగ భద్రత కు ముప్పు తెచ్చింది.ఈ కోడ్ ట్రేడ్ యూనియన్ లను ఉద్యోగుల కార్మికుల సంఘటితశక్తిని బలహీనం చేస్తుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే భవన నిర్మాణ రంగంలో పనిచేసే కార్మికులకి లేబర్ డిపార్ట్మెంట్ నుంచి (బి వో సి డబ్ల్యూ) కార్డు ద్వారా వచ్చే బెనిఫిట్స్ ని కార్మికులకు అందకుండా ఆ యొక్క స్కీం ని ప్రైవేటు ఇన్సూరెన్స్ కంపెనీలకు అప్పజెప్పాలి అనే ప్రయత్నం చేస్తుంది.కాబట్టి తక్షణమే వీటన్నిటిని.ఉపసంహరించుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జె స్వామి (కన్వీనర్) సిఐటియు జూబ్లీహిల్స్ జోన్,డివిజన్ అధ్యక్షులు,బి లక్ష్మణ్ ప్రధాన కార్యదర్శి,బి దేవదాస్ నాయకులు బి.బాలయ్య, వెంకటేష్.పెద్దకూరయ్య సత్యనారాయణ,అశోక్,తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ సేన
TELANGANA SENA TELUGU DAILY తెలుగు దినపత్రిక
శుక్రవారం 04 -07 - 2025

# అనుమతి లేని నిర్మాణాలపై చర్యలు తప్పవు

## పంచాయతీ కార్యదర్శి అన్వర్ అలీ



**ముధోల్/జూలై 03/తెలంగాణ సేన న్యూస్ :** గ్రామపంచాయతీ అనుమతి లేని నిర్మాణాలపై చట్టపరంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని పంచాయతీ కార్యదర్శి అన్వర్ అలీ అన్నారు. మండల కేంద్రమైన ముధోల్ లోని గ్రామపంచాయతీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ గ్రామంలో నూతనంగా నిర్మాణాలు చేపడుతున్న వారు విధిగా సరైన పత్రాలతో అనుమతి కొరకు దరఖాస్తు చేయాలని సూచించారు. అనంతరం క్షేత్రస్థాయిలో పరిశీలించి అనుమతి ఇచ్చిన తర్వాతనే ఇంటి నిర్మాణాలను ప్రారంభించాలని పేర్కొన్నారు. గ్రామపంచాయతీ అనుమతి లేని నిర్మాణాలు చేపడుతున్నట్లు తమ దృష్టికి వచ్చిందని వాటిని గుర్తించి చట్టపరంగా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఇప్పటికె తమ సిబ్బంది వార్డుల వారీగా అనుమతి లేని నిర్మాణాలను గుర్తించి జాబితాను సైతం సిద్ధం చేసినట్లు తెలిపారు. అదేవిధంగా గ్రామపంచాయతీకి విధిగా ఇంటి పన్ను సైతం చెల్లించాలని అన్నారు.

# నాచారం దేవస్థానం డైరెక్టర్ గా జగ్గయ్యగారి శేఖర్ ఎన్నిక

## ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో జగ్గయ్యగారి శేఖర్ కు సన్మానం



**తెలంగాణ సేన :** సిద్దిపేట జిల్లా గజ్వేల్ మండల ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు, గజ్వేల్ ప్రజ్ఞాపూర్ వాసవి క్లబ్ అధ్యక్షుడు జగ్గయ్యగారి శేఖర్, నాచారం దేవస్థానం డైరెక్టర్ గా ఎన్నికైన సందర్భంగా గురువారం వారిని ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఘన సన్మానం చేసి అభినందనలు తెలిపారు, ఈ సందర్భంగా గజ్వేల్ మాజీ ఉపసర్పంచ్ నంగునూరి సత్యనారాయణ మాట్లాడుతూ, జగ్గయ్యగారి శేఖర్ సేవలు అభినందనీయం అని, వ్యాపార రాజకీయ రంగంలో రాణించి కాంగ్రెస్ పార్టీలో అంచెలంచలుగా ఎదిగి నాచారం దేవస్థానం డైరెక్టర్ గా ఎన్నికవ్వడం సంతోషంగా ఉందని, ఆ పదవికి వన్నె తెచ్చే విధంగా కృషి చేయాలని వారికి సూచించడం జరిగిందని అన్నారు ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు

# పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరు పాల్గొనాలి



**ముధోల్:03జూలై(తెలంగాణ సేన న్యూస్.) :** పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావా లని శ్రీ సరస్వతి శిశు ఉన్నత పాఠశాల విద్యాపీఠం తెలంగా ణ ప్రాంత పర్యావరణ ప్రముక్ విద్యాసాగర్ అన్నారు. గురు వారం మండల కేంద్రమైన ము ధోల్ లోని శ్రీ సరస్వతి శిశు మందిర్ ఉన్నత పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ ప రిసరాల పరిశుభ్రతను పరిరక్షిం చుకోవాలని తెలియజేశారు. వి ద్యార్థులకు పరిసరాల పరిశుభ్ర తపై అవగాహన కల్పించారు. అనంతరం పాఠశాల ఆవరణ లో విద్యార్థులతో కలిసి మొ క్కలను నాటారు.ఈ కార్యక్ర మంలో పాఠశాల ప్రధానాచా ర్యులు సారథి రాజు, అకడ మిక్ ఇంచార్జీ స్వప్న శర్మ, ఆచా ర్యులు విద్యార్థులు పాల్గొన్నా రు.

# విద్యార్థులు అనుకున్న లక్ష్యాలను సాధించాలి



**ముధోల్:03జూన్(తెలంగాణ సేన న్యూస్) :** విద్యార్థులు అనుకున్న లక్ష్యాలను సాధించాలని ముధోల్ ఎస్సై బిట్ల పెర్సిస్ అన్నారు.మాదకద్రవ్యాల నిర్మూలన వా రోత్సవాలు భాగంగా నిర్వహిం చిన పెయింటింగ్ లో ఉత్త మ ప్రతిభ కనబరిచిన ఆశ్రమ పాఠ శాల విద్యా ర్థులకుప్రశంస పత్రాలను గురువారం అందజేశారు. జిల్లా ఎ స్పీ ఆదేశాల మేరకు గత నె లలో మాదకద్రవ్యాల నిర్మూ లన వారోత్సవాల్లో ఆయా పా ఠశాలల్లో పోటీ పరీక్షలను ని ర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ... విద్యా ర్థులు క్రమశిక్షణతో చదువుకో ని ఉన్నత శిఖరాల ను అధిరో హించాలన్నారు. మత్తు పదా ర్థాలకు బానిస కాకుండా ఉండాలన్నారు. యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉం డాలని సూచించారు. విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని అన్నారు. అనంత రం పెయింటింగ్ పోటీల్లో ఉత్త మ ప్రతిభ కనబరిచిన విద్యా ర్థుల కు ప్రశంస పత్రాలతో పాటు మోడల్ ను అందజే శారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమ పాఠశాల ప్రిన్సిపాల్ సూర్య దాస్,ఉపాధ్యాయులు శ్రీనివాస్, ఇస్తరి,వసంతరావు జే.పాండు తోపాటు తదితరులున్నారు.

# యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

## - ముధోల్ ఎస్సై బిట్ల పెర్సిస్





**ముధోల్, జూలై 03 (తెలంగాణ సేన న్యూస్.) :** యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని ఎస్సై బిట్ల పెర్సిస్ అన్నారు. గురువారం మండల కేంద్రమైన ముధోల్ లోని జిల్లా ఉన్నత పాఠశాలలో విద్యార్థు లకు ఏర్పాటు చేసిన సమావే శంలో ఆమె మాట్లాడారు. వి ద్యార్థులు మత్తు పదార్థాల పైన అవగాహన కలిగి ఉండి వాటికి బానిస కాకుండా జరిగే అనర్థాల పైన వివరించారు. గు డ్ టచ్ - బ్యాడ్ టచ్ తో పా టు ఫోక్స్ చట్టం పైన తెలియజే శారు. 100 డయల్ పై వివరిం చారు.మత్తు పదార్థాలు ఎవరై నా అమ్మితే సమాచారం అంద జేయాలని అన్నారు. విద్యార్థు లు శ్రద్ధతో చదివి ఉన్నత శిఖ రాలను అధిరోహించి తల్లిదం డ్రుల కలలను నెరవేర్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ అమీర్ కుసురు,పీఈటీ శ్రీనివాస్, ఉపా ధ్యాయులు రత్నాకర్, రాజేశ్వ ర్, గణేష్, శ్రీనివాస్,సంజయ్ అప్ప,సత్యనారాయణ ముజీ బ్ తో పాటు తదితరులు పాల్గొన్నారు

# ఎంపీ ఈటెల రాజేందర్ ను కలిసిన గజ్వేల్ బీజేపీ నాయకులు



**తెలంగాణసేన :** బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యులు మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్ ను వారి నివాసంలో బిజెపి సిద్దిపేట జిల్లా అధ్యక్షులు బైరి శంకర్ ముదిరాజ్ తో కలిసి మర్యాదపూర్వకంగా కలిసిన గజ్వేల్ బీజేపీ నాయకులు ఈ సందర్భంగా ఎంపీ ఈటెల రాజేందర్ గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ లో బీజేపీ జండా ఎగరేసేందుకు కార్యకర్తలు కష్టపడి పని చెయ్యాలని సూచించడం జరిగిందని తెలిపిన గజ్వేల్ పట్టణ బిజెపి అధ్యక్షులు మనోహర్ యాదవ్ ఈ కార్యక్రమంలో నాగు ముదిరాజ్, పంజాల రాజు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# లంబాడీల హక్కుల కోసం ఈ ప్రభుత్వాలపై పోరాడుదాం

రాష్ట్రంలో అత్యధిక జనాభా గలిగి న లంబాడాలకు మంత్రివర్గంలో స్థానం కల్పించాలి.

గిరిజన హక్కులకై కదం తొక్కిన లంబాడీ హక్కుల పోరాట సమితి (ఎల్ హెచ్ పి ఎస్)

మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని వీరబ్రహ్మేంద్ర స్వామి దేవాలయంలో ఎల్ హెచ్ పి ఎస్ 29 ఆవిర్భావ సభ.

పెద్ద ఎత్తున కదిలి వచ్చి సభను విజయవంతం చేసిన లంబాడి ప్రజలు.






**మహబూబాబాద్ జులై 03 :** లంబాడి హక్కుల పోరాట సమితి ఎల్ హెచ్ పి ఎస్ (నంగారభేరి) 28వ వార్షికోత్సవ సభ మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని వీరబ్రహ్మేంద్ర స్వామి దేవాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ యొక్క సభకు ఎల్ హెచ్ పి ఎస్ జిల్లా అధ్యక్షుడు ఆంగోత్ చందులాల్ అధ్యక్షతన మహబూబాబాద్ శాసనసభ్యులు మురళి నాయక్, ఎల్ హెచ్ పి ఎస్ జాతీయ ప్రధాన కార్యదర్శి కోటియా నాయక్ మాట్లాడుతూ....... రాష్ట్రంలో అత్యధిక జనాభా కలిగిన లంబాడీలకు మంత్రివర్గంలో స్థానం కల్పించకుండా, రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం వహించడం తగదని అన్నారు. కేంద్ర ప్రభుత్వం గోరుబోలి భాషలో అధికారికంగా గుర్తించి ఎనిమిదవ షెడ్యూల్లో చేర్చేవరకు ఎల్ హెచ్ పి ఎస్ అవిశ్రాంతంగా పోరాటం చేస్తుందని తెలిపారు. ఎస్టీల రిజర్వేషన్లను కేంద్ర ప్రభుత్వం 7% శాతం నుండి 14% శాతానికి పెంచాలని డిమాండ్ చేశారు. గిరిజనులకు సాగు చేసుకుంటున్నా భూములకు ప్రతి గిరిజన రైతుకి పోడు పట్టాలు ఇవ్వాలని అన్నారు. 2023 ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో ఐటిడిఏను ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చిందని, ఆ హామీని తక్షణమే అమలు చేయాలని అన్నారు. నూతన గ్రామపంచాయతీలకు రెవెన్యూ గ్రామపంచాయతీలుగా ఏర్పాటు చేయాలని, పెండింగ్ లో ఉన్న ట్రై కార్ రుణాలను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. బెస్ట్ అవైలబుల్ స్కూల్ సంబంధించిన నిధులను విడుదల చేయకపోవడంతో ప్రైవేట్ పాఠశాల యజమాన్యాలు విద్యార్థులకు స్కూల్లో రానీయకపోవడం, హాలో ఎల్ హెచ్ పి ఎస్ పోరాటం చేసిన రాష్ట్ర ప్రభుత్వ స్పందించకపోవడం విడ్డూరమని అన్నారు. తక్షణమే బెస్ట్ అవైలబుల్ స్కూల్ సంబంధించిన నిధులను విడుదల చేయాలని ఎల్ హెచ్ పి ఎస్ డిమాండ్ చేస్తుంది అని అన్నారు. ఎస్సీ ఎస్టీ కోసం ఏర్పాటు చేసిన సబ్ ప్లాన్ నిధులను పక్కదారి మళ్లించకుండా, గిరిజనుల అభివృద్ధి కొరకు మాత్రమే ఉపయోగించాలని డిమాండ్ చేశారు. పెండింగ్లో ఉన్న విద్యార్థుల ఉపకార వేతనాలు, గత మూడు సంవత్సరాలుగా పెండింగ్లో ఉన్నాయని, వాటిని తక్షణమే విడుదల చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎల్ హెచ్ పి ఎస్ జాతీయ ప్రధాన కార్యదర్శి గుగులోతు హరినాయక్, బోడ లక్ష్మణ్ నాయక్, మాజీ సర్పంచ్ భూక్య నెహ్రూ నాయక్, గూగుల్ వెంకట్ నాయక్, భూక్య రామ్మూర్తి నాయక్,ఎల్ ఎస్ ఓ జిల్లా అధ్యక్షుడు బోడ చందులాల్, మూడ్ రవి నాయక్, అజ్మీర శ్రీనివాస్ నాయక్, భూక్య రమేష్, అజ్మీర వెంకన్న, భాను పవన్, తేజావత్ మంగీలాల్, లావుడియా ఉదయ్, విజయ భాయ్, తదితరులు పాల్గొన్నారు.

# సేవా సమితి ఆధ్వర్యంలో బుక్స్ పంపిణీ




**నకిరేకల్ ,తెలంగాణ సేన:** నానా సేవా సమితి ఆధ్వర్యంలో నకిరేకల్జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని విద్యార్థిని విద్యార్థులకు ఉచిత నోట్ బుక్స్ పెన్నులు పంపిణీ చేసారు నానా సేవా సమితి జిల్లా అధ్యక్షులు యాతాకుల శేఖర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో సేవా సమితి వ్యవస్థాపకులు వనగండ్ల సైదులు మాట్లాడుతూ పాఠశాల స్థాయిలోనే పెద్ద లక్ష్యాలను ఎంపిక చేసుకుని వాటిని సాధించే ప్రయత్నం చేయాలని మంచి నడవడికతో సమాజం పట్ల బాధ్యతగా నడుచుకోవాలని ఎలాంటి చెడు అలవాట్లకు గురి కావద్దన్నారు .గురువుల సలహాలతో ఉన్నత స్థాయికి చేరుకోవాలని విజ్ఞప్తి చేశారు . ఈ సందర్భంగా 150 మందికి ఉచిత నోట్ బుక్స్ పెన్నులు పంపిణీ చేసారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధాన చార్యులు రాములు బి ఎం ఎస్ జిల్లా అధ్యక్షులు చెదుపల్లి కాశీరాం బిఎం ఎఫ్ జిల్లా నాయకులు బొలికొండ లింగయ్య పాల్గొన్నారు.

# ప్రైవేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి

## ఎస్సీ ఎస్టీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు కట్టెల శివకుమార్



**నల్గొండ జిల్లా, తెలంగాణ సేన:** నలగొండ జిల్లా ఎస్సీ,ఎస్టీ విద్యార్థి సంఘం కార్యాలయం నందు అధిక ఫీజులు వసూలు చేస్తున్న ప్రైవేట్ పాఠశాలలు గుర్తింపు రద్దు చేయాలని ఎస్సీ ఎస్టీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు కట్టెల శివకుమార్ గురువారం అన్నారు. ఈ సందర్భంగా నిబంధనలకు విరుద్ధంగా జిల్లాలో పాఠశాల లక్షల రూపాయలు ఫీజులు టెక్నో ఈ టెక్నో స్పార్క్ బ్యాచ్ అని పేద బడుగు బలహీన వర్గాల కి చెందిన ఎస్సీ, ఎస్టీ బీసీ మైనారిటీ అగ్రవర్ణ పేద బిడ్డల దగ్గర లక్షల రూపాయలు వసూలు చేయడం చాలా దుర్మార్గమన్నారు. జిల్లా యంత్రాంగం నిమ్మక్క నీరెత్తినట్టు వ్యవహరించడం దౌర్భాగ్యకరమని బడుగు బలహీన వర్గాలకి చెందినవారికి విద్య వైద్యం ఉచితంగా అందించాలని ప్రైవేట్ పాఠశాలలో నర్సరీకే 30వేల రూపాయల డొనేషన్ తీసుకుంటూ ఏడవ తరగతి లోపు విద్యార్థులకు 70 వేలు ఆపై విద్యార్థులకు లక్షల రూపాయలు వసూలు చేస్తు ఒకే బ్యానర్ తో పర్మిషన్ తీసుకొని మూడు నాలుగు స్కూల్స్ పాఠశాలలు నడుపుతూ బుక్స్ నోట్స్ యూనిఫాం అని విక్రయిస్తూ కనీస మౌలిక వసతులు లేవు క్రీడా ప్రాంగణాలు లేవు బిల్డింగ్ కమర్షియల్ కాంప్లెక్స్ లో స్కూల్ నడుపుతున్నారు అలాంటి వాటిని గుర్తించి వెంటనే రద్దుచేసి పేద బడుగు బలహీన వర్గాల విద్యార్థుల తల్లిదండ్రులకు న్యాయం చేయాలని మాట్లాడడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో సెంట్రల్ కమిటీ మెంబర్ కొండేటి నరేష్ కుమార్ గౌరవ సలహాదారులు కందుల విజయ్ కుమార్ రాష్ట్ర కమిటీ సభ్యులు బుకారెడ్డి సింగారం అజయ్ కుమార్ రాష్ట్ర కోఆర్డినేటర్ బాకీ తరుణ్ జిల్లా కన్వీనర్ అల్లంపల్లి కొండన్న జిల్లా కోఆర్డినేటర్ వినోద్ చారి యూత్ పట్టణ అధ్యక్షులు షర్తు యశ్వంత్ కోఆర్డినేటర్ షర్తు చరణ్ సోషల్ మీడియా ఇన్చార్జ్ మారేపల్లి శివ తదితరులు పాల్గొన్నారు.

# కడ్తాల్లో హైమద్ పాషా మృతి..

## పరామర్శించిన వి. సత్యనారాయణ గౌడ్



**సోన్. /జులై 03/తెలంగాణ సేన న్యూస్:** మండలంలోని కడ్తాల్ గ్రామంలో విషాదం చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన హైమద్ పాషా (చోటు) ఇటీవల అనారోగ్యంతో కన్నుమూశారు. ఈ విషయం తెలుసుకున్న నిర్మల్ ఉమ్మడి మండల పరిషత్ మాజీ అధ్యక్షుడు వి. సత్యనారాయణ గౌడ్ బుధవారం రోజు హైమద్ పాషా సోదరుడు, విశ్రాంత ఆర్టీసీ కంట్రోలర్ మహమ్మద్ మౌలానా కుటుంబాన్ని పరామర్శించారు. మృతుడి నివాసానికి చేరుకున్న సత్యనారాయణ గౌడ్, మహమ్మద్ మౌలానాను ఓదార్చి, హైమద్ పాషా మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మృతుడి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఈ పరామర్శ కార్యక్రమంలో సత్యనారాయణ గౌడ్ వెంట పిఎసిఎస్ వైస్ చైర్మన్ బర్మదాసు, బిజెపి నాయకులు మేకల అశోక్, కే. లక్ష్మారెడ్డి, ఎం. శంకరన్న, మాజీ ఉపసర్పంచ్ భీమేష్, రమణ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఏకలవ్య పాఠశాలలో పోలీస్ జాగృతి కళాబృందం ప్రదర్శన

## మూఢనమ్మకాలపై అవగాహన



**కొత్తగూడ తెలంగాణ సేన. :** పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మండలంలోని పోగుళ్లపల్లి ఏకలవ్య పాఠశాల నందు మాదకద్రవ్యాల నియంత్రణగా సైబర్ సెక్యూరిటీ రహదారి భద్రత, మహిళ శిశుభద్రత మూఢనమ్మకాలపై అవగాహన కల్పించడానికి ఏకలవ్య పాఠశాలలో పోలీస్ జాగృతి కళాబృందం వారిచే కొత్తగూడ ఎస్సై పి కుశకుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారుద.

# హుజరాబాద్ ప్రభుత్వ ఎస్సీ కళాశాల వసతి గృహంలో విద్యార్థులకు సువర్ణావకాశం: 170 సీట్లు ఖాళీ!

వసతి గృహం సంక్షేమ అధికారి కొలిపాక సుమన్ .



**తెలంగాణ సేన హుజురాబాద్, ప్రతినిధి జూలై 03:** హుజరాబాద్లోని ప్రభుత్వ ఎస్సీ కళాశాల వసతి గృహం ఉన్నత విద్యను అభ్యసించాలనుకునే ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఓసీ విద్యార్థులకు అద్భుతమైన అవకాశాన్ని కల్పిస్తోంది. మొత్తం 200 సీట్ల సామర్థ్యం కలిగిన ఈ వసతి గృహంలో ప్రస్తుతం 30 సీట్లు మాత్రమే భర్తీ అయ్యాయి. ఇంకా 170 సీట్లు అందుబా టులో ఉన్నాయని వసతి గృహం సంక్షేమ అధికారి కొలిపాక సుమన్ గురువారం ఒక ప్రతిక ప్రకటనలో తెలియ జేశారు.ఈ ఖాళీలలో ఎస్సీ విద్యార్థులకు 138 సీట్లు, ఎస్టీ విద్యార్థులకు 9 సీట్లు, బీసీ విద్యార్థులకు 20 సీట్లు, ఓసీ విద్యార్థులకు 3 సీట్లు కేటా యించబడ్డాయి.అర్హులైన విద్యార్థులందరూ ఈ అవకా శాన్ని సద్వినియోగం చేసుకొ ని, నాణ్యమైన వసతి సౌకర్యా లతో కూడిన విద్యను పొందా లని ఆయన పిలుపునిచ్చారు. అత్యాధునిక సౌకర్యాలతో విద్యార్థుల సంక్షేమం ఈ వసతి గృహం విద్యార్థులకు కేవలం ఆశ్రయం మాత్రమే కాకుండా, వారి చదువుకు మరియు వ్యక్తిగత అభివృద్ధికి తోడ్పడే అనేక సౌకర్యాలను అందిస్తోం ది.హాస్టల్లో గీజర్ సౌకర్యం అందుబాటులో ఉండటంతో విద్యార్థులు ఎటువంటి ఇబ్బం దులు లేకుండా వేడి నీటిని పొందవచ్చు. పౌష్టి కాహారంపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ, వారానికి ఆరు కోడిగుడ్లు, ఆరు అరటి పండ్ల ను అందిస్తున్నారు. అంతే కాకుండా, విద్యార్థులకు రుచికరమైన ఆహారాన్ని అందించేందుకు వారానికి రెండుసార్లు చికెన్, నెలకు రెండుసార్లు మటన్ అందిస్తున్నామని వసతి గృహం సంక్షేమ అధికారి తెలిపారు.

ఆధునిక విద్యకు అవసరమైన కంప్యూటర్ సౌకర్యం వసతి గృహంలో ఏర్పాటు చేశారు. విద్యార్థులు తమ ప్రాజెక్టులు, పరిశోధనలు మరియు ఆన్లైన్ తరగతుల కోసం దీనిని ఉపయోగించు కోవచ్చు. విజ్ఞానాన్ని పెంపొం దించుకో వడానికి వీలుగా లైబ్రరీ పుస్తకాలు అందు బాటులో ఉంచబడ్డాయి. పరిశు భ్రమైన తాగునీటి కోసం మినరల్ వాటర్ సౌకర్యం కూడా కల్పించారు.వీటన్నిటి తో పాటు, విద్యార్థుల వ్యక్తిగత ఖర్చుల కోసం నెలకు రూ. 500 పాకెట్ మనీని నేరుగా వారి బ్యాంక్ అకౌంట్లలోకి జమచేసే సౌకర్యం ఉండటం విశేషం. ఇది విద్యార్థుల ఆర్థిక భారాన్ని తగ్గించడంతో పాటు, వారికి స్వాతంత్ర్యాన్ని కూడా అందిస్తుందని ఆయన పేర్కొన్నారు.ఆసక్తి గల విద్యార్థులు తక్షణమే వసతి గృహం సంక్షేమ అధికారి కొలిపాక సుమన్ను 9603880421 నంబర్కు సంప్రదించి వివరాలు తెలుసుకోవచ్చని, భవిష్యత్తును తీర్చిదిద్దు కోవడానికి ఇది ఒక చక్కటి వేదిక అని హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ సుమన్ పునరుద్ఘాటించారు.

# రేపు ఎల్బి స్టేడియంలో జరిగే జై బాపు! జై భీమ్!! జై సంవిధాన్ !!! సభను విజయవంతం చెయ్యండి

## జమ్మికుంట మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అంబాల రాజు



**తెలంగాణ సేన హుజురాబాద్ ప్రతినిధి జూలై 03 :** రేపు హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో జరిగే సభను విజయవంతం చేయాలని జమ్మికుంట మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ అంబాల రాజు గురువారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు ఈ సందర్భంగా జమ్మికుంట మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అంబాల రాజు మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ రాజ్యసభ ప్రతిపక్ష నాయకులు అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ముఖ్యఅతిథిగా హాజరవుతున్నారు ఈ సభకు జమ్మికుంట మండలం నుండి మేధావులు కార్మికులు కర్షకులు దళితులు బీసీలు పెద్ద ఎత్తున హాజరుకావాలన్నారు.జై బాపు.. జై భీమ్.. జై సంవిధాన్.. అనే నినాదంతో భావి ప్రధాని రాహుల్ గాంధీ ఆదేశాల మేరకు,ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ముందుకు వెళ్తున్న తరుణంలో,రేపు జరిగే ఈ సభను విజయవంతం చేయాలని రాబోయే స్థానిక సంస్థలలో ప్రతి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేయలన్నారు.తెలంగాణ రాష్ట్రంలో ప్రజాస్వామ్యం రక్షించే విధంగా మతతత్వ శక్తుల నుండి భారతదేశాన్ని విముక్తి చేయాలని, దేశంలో ప్రధాని నరేంద్ర మోడీ చేస్తున్న దళిత బీసీ వ్యతిరేక విధానాన్ని ఎండగట్టాలన్నారు.తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో దళితలకు బీసీలకు పెద్దపీట వేసి అన్నిట్లో వారికి అవకాశాలు ఇస్తున్నారు కేంద్రం మెడలు వంచి ఎస్సీ వర్గీకరణ సాధించుకోవడం జరిగింది మరియు బీసీ డిక్లరేషన్ ద్వారా రేపు రాబోయే స్థానిక సంస్థల ఎలక్షన్లలో పోటీ చేసే అభ్యర్థులకు 42% రిజర్వేషన్ అవకాశం కల్పించి ప్రతి గ్రామంలో కాంగ్రెస్ జెండా ఎగుర వేసే ఆలోచన మేరకు రేపు ఎల్బీ స్టేడియంలో జరుగబోయే సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# బబ్బూరి రాందాస్ గౌడ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఇంగ్లీష్ పుస్తకాల పంపిణీ

## బబ్బురి రాందాస్ గౌడ్ సేవలు అభినందనీయం ు ఎస్ ఐ దామోదర్




**తెలంగాణసేన :** సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలం చేబర్తి ప్రాథమిక పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు బబ్బూరి రాందాస్ గౌడ్ ఇంగ్లీష్ బుక్ మెటీరియల్స్ అందజేశారు, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎస్ ఐ దామోదర్ మాట్లాడుతూ బబ్బూరి రాందాస్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు ఇంగ్లీష్ బుక్ మెటీరియల్స్ అందజేయడం వారి సేవలు అభినందనీయం అని ప్రభుత్వ పాఠశాలకు దాతలు అండగా ఉండాలని కోరుకుంటూ, చక్కని విద్యను అందిస్తున్న చేబర్తి ప్రాథమిక పాఠశాల అధ్యాపక బృందానికి అభినందనలు తెలిపారు అనంతరం బబ్బూరి రాందాస్ గౌడ్ మాట్లాడుతూ మానవసేవే మాధవసేవ అని దాదాపు పది సంవత్సరాలుగా చేబర్తి ప్రాథమిక పాఠశాల లో ఇంగ్లీష్ బుక్ మెటీరియల్స్ అందజేయడం జరుగుతుందని,విద్యార్థిని విద్యార్థులు చక్కగా విద్యని అభ్యసించి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు, ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ అశోక్, తాజా మాజీ ఉప సర్పంచ్ స్వామి, మాజీ కో ఆప్షన్ సభ్యులు నయీం షరీఫ్,మల్లేశం, ప్రధానోపాధ్యాయులు శంకర్ రెడ్డి,నర్సింలు, అధ్యాపక బృందం, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# కబ్జాకు ప్రయత్నిస్తే కటకటాలే!

**'ఎక్స్ ట్రా'లు చేస్తే ఊచలు లెక్కబెట్టాల్సిందే**
**'ఎక్స్ టార్షన్'కు ఇక జైలే గతి**
**'సివిల్' అంటూ గతంలో తప్పించుకున్న పోలీసులు**
**ఎస్పీ అఖిల్ మహాజన్ వచ్చాక మారిన పరిస్థితులు**
**సామాన్య ప్రజల్లో హర్షాతిరేకాలు**

-ఫిరోజ్ ఖాన్, సీనియర్ ఫ్రీలాన్స్ జర్నలిస్ట్, 9640466464



**ఆదిలాబాద్ జిల్లా జులై 03 తెలంగాణ సేన:-** 'సార్ మా భూమిని గూండాలు కబ్జా చేశారు. నకిలీ పత్రాలతో రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. మేం పేదోళ్లం. మాకు న్యాయం చేయండి' అంటూ గతంలో ఎవరైనా పోలీస్ స్టేషన్ కు వెళ్లి ఫిర్యాదు చేస్తే.. 'ఇది సివిల్ కేసు. కోర్టుకు వెళ్లి తేల్చుకోండి. ఇందులో మేమేం చేయలేం' అంటూ పోలీసులు తప్పించుకునేవాళ్లు. కొందరు తమను బ్లాక్ మెయిల్ చేస్తూ డబ్బుల కోసం బెదిరిస్తున్నారని కంప్లయింట్ ఇస్తే.. 'మమ్మల్నేం చేయమంటారు' అని జవాబిచ్చేవారు. రౌడీల బెదిరింపులపై సమాచారమిచ్చినా లైట్ తీసుకునేవారు. కానీ ఆదిలాబాద్ ఎస్పీగా అఖిల్ మహాజన్ వచ్చాక పరిస్థితి మారింది. ఆయన ఆదేశాలతో పోలీసులు యాక్టివ్ అయ్యారు. సివిల్ కేసులు అని తప్పించుకోకుండా సమస్య పరిష్కారానికి కృషి చేస్తున్నారు. అన్నీ పరిశీలించి.. అక్రమార్కులపై కేసులు నమోదు చేసి కటకటాల వెనక్కి పంపుతున్నారు. దీంతో సామాన్య ప్రజల్లో హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి.

**'రియల్'.. గుభేల్!**

మొన్నటి వరకు కబ్జాల పర్వం కొనసాగించిన 'రియల్' అక్రమార్కుల ఇష్టారాజ్యానికి అఖిల్ మహాజన్ వచ్చాక బ్రేక్ పడింది. ప్రభుత్వ, ప్రైవేటు భూముల కబ్జా చేస్తున్న, అక్రమ రిజిస్ట్రేషన్లు చేస్తున్న కొంత మందిపై కేసులు నమోదు చేసి జైలుకు పంపడంతో రియల్ ఎస్టేట్ లో అక్రమాలు చేసి కోట్లు సంపాదించిన వారి గుండెలు ఇప్పుడు గుభేల్ మంటున్నాయి. 2010లో ఖానాపూర్ శివారులో అటవీ భూమిని ప్లాట్లుగా చేసి విక్రయించిన కేసులో బీజేపీకి చెందిన ఓ కీలక నేతపై ఇటీవల పోలీసులు కేసు నమోదు చేసి కటకటాల వెనక్కి పంపారు. అంతేకాకుండా 'రియల్' మోసం కేసులో ఓ బీఆర్ఎస్, కాంగ్రెస్ నేతను సైతం అరెస్ట్ చేశారు. మున్సిపాలిటీ ల్యాండ్ ను ఫేక్ నంబర్ తో రిజిస్ట్రేషన్ చేసి అమ్మేందుకు ప్రయత్నించిన వ్యక్తిపై సైతం ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. ప్రభుత్వ స్థలాలు ఇప్పిస్తానని, ప్లాట్లు అమ్ముతానని చెబుతూ మోసం చేస్తున్న నిర్మల్ జిల్లా ఖానాపూర్ కోర్టులో విధులు నిర్వహిస్తున్న ఓవ్యక్తిపై సైతం కేసు నమోదు చేశారు. అంతేకాకుండా ఓ దుకాణాన్ని అద్దెకు తీసుకొని.. మున్సిపాలిటీ నుంచి నంబర్ తీసుకొని రిజిస్ట్రేషన్ చేసుకున్న రియల్ ఎస్టేట్ వ్యాపారిని సైతం జైలు ఊచలు లెక్కబెట్టేలా చేశారు. దీంతో ఇన్నాళ్లు ఇష్టారాజ్యంగా వ్యవహరించిన రియల్ ఎస్టేట్ అక్రమార్కులు ఇప్పుడు సైలెంట్ అయ్యారు.

**'ఎక్స్ టార్షన్' చేస్తే అంతే సంగతులు..**

వివిద కారణాలు చూపెట్టి, బెదిరింపులకు గురి చేస్తూ డబ్బులు డిమాండ్ చేస్తున్న వ్యక్తులపైనా ఎస్పీ ప్రత్యేక దృష్టి పెట్టారు. ఫిర్యాదులు రాగానే.. అన్ని పరిశీలించి నిజమని తేలితే వెంటనే ఎక్స్ టార్షన్ చేసిన వారిపై ఎఫ్ఐఆర్ నమోదు చేసి రిమాండ్ కు తరలిస్తున్నారు. ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో ఓ స్కూల్ యాజమాన్యాన్ని బెదిరించి డబ్బులు డిమాండ్ చేసిన కొందరు యువకులపై కేసులు నమోదు చేశారు. అంతేకాకుండా తమను డబ్బుల కోసం బెదిరిస్తున్నారని వచ్చిన ఫిర్యాదుల ఆధారంగా ఇప్పటి వరకు ఏడెనిమిది మంది విలేకరులపై ఎఫ్ఐఆర్ లు నమోదు చేశారు. పలువురిని రిమాండ్ కు తరలించారు. పశువుల వాహనాలను ఆపి చంపుతానని బెదిరిస్తూ డబ్బులు వసూలు చేసిన ఆదిలాబాద్ పట్టణానికి చెందిన వ్యక్తిని అరెస్ట్ చేశారు. వడ్డీల పేరుతో ప్రజల నడ్డి విరుస్తున్న వారిని సైతం గుర్తించి కేసులు నమోదు చేస్తున్నారు.

**రౌడీయిజంపై ఉక్కుపాదం**

జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణకు అఖిల్ మహాజన్ ప్రత్యేకదృష్టి సారించారు. ఇందుకోసం ముందుగా రౌడీయిజంపై ఉక్కుపాదం మోపారు. ఇందులో భాగంగా సోషల్ మీడియాపై స్పెషల్ నజర్ పెట్టారు. కత్తులు, కటార్లు, తల్వార్లతో రీల్స్ చేస్తూ ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్న వారిని గుర్తించి కటకటాల వెనక్కి పంపారు. అంతేకాకుండా జిల్లా కేంద్రంలో రౌడీషీటర్లతో రౌడీ మేళా సమావేశం నిర్వహించి వార్నింగ్ ఇచ్చారు. జనాలను బెదిరించడం, డబ్బులు వసూలు చేయడం మానుకోవాలని హెచ్చరించారు. సోషల్ మీడియాలో ఎక్స్ ట్రాలు చేస్తే ఊరుకునేది లేదని, ప్రవర్తన మార్చుకోకపోతే పీడీ యాక్ట్ లు సైతం నమోదు చేస్తామని వార్నింగ్ ఇచ్చారు.

**వివిధ కేసులు సైతం..**

ఎస్పీ నేతృత్వంలో జిల్లా పోలీసులు అనేక కేసులను ఛేదించారు. ఇచ్చోడ మండలంలో జరిగిన ఫేక్ సర్టిఫికెట్ స్కామ్ నుసైతం వెలుగులోకి తీసుకొచ్చారు. పదివేలకు ఓ బాలికను విక్రయించిన కేసును సైతం ఛేదించారు. రేషన్ బియ్యాన్ని 25 కిలోల బ్యాగుల్లో ప్యాక్ చేసి ప్రైవేట్ దుకాణాల్లో విక్రయిస్తుండగా, దాడి చేసి పట్టుకున్నారు. వాహనాలకు మోడిఫైడ్ సైలెన్సర్లు బిగించి శబ్ద కాలుష్యం చేస్తుండగా.. అలాంటి సైలెన్సర్లను తొలగించి వాటిని నాశనం చేశారు. అంతర్రాష్ట్ర ఆటోల దొంగల ముఠాను సైతం అదుపులోకి తీసుకున్నారు.

**అనేక కార్యక్రమాలు**

శాంతిభద్రతల పరిరక్షణకు ఎస్పీ అన్ని అంశాలపైనా దృష్టి పెడుతున్నారు. సైబర్ క్రైమ్స్ ను నియంత్రించేలా అవగాహన కల్పిస్తున్నారు. ప్రతి సోమవారం ఎస్పీ ఆఫీసులో ప్రజాఫిర్యాదుల విభాగం నిర్వహించి వందలాది మంది నుంచి కంప్లయింట్స్ స్వీకరిస్తున్నారు. వాటికి పరిష్కారం చూపేలా అధికారులకు ఆదేశాలు జారీ చేస్తున్నారు. బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన, ప్రతి చిన్నారి పాఠశాలకు వెళ్లేలా కృషి చేస్తున్నారు. మత్తు వల్ల జరిగే దుష్పరిణామాలపైఅవగాహన కలిగేలా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో 5కే రన్ సైతం నిర్వహించారు. వర్షాకాలంలో ఆదిలాబాద్ జిల్లాలో వరదలు వస్తే ఎలాంటి ప్రాణనష్టం జరగకుండా ముందుజాగ్రత్తగా 20 మందితో డిస్ట్రిక్ట్ డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ ను ఏర్పాటు చేసి వారికి ప్రత్యేకంగా శిక్షణ ఇచ్చారు. యువతులు, మహిళలు, చిన్నారుల భద్రత కోసం 'అభయ మై ట్యాక్సీ ఇన్ సేఫ్' అనే కార్యక్రమాన్ని చేపట్టి.. డ్రైవర్ల వివరాలు ఈజీగా తెలిసేలా మూడువేలకు పైగా ఆటోలను ఇందులో రిజిస్ట్రేషన్ చేయించారు. గిరిజన, మారుమూల గ్రామాల్లో 'పోలీసులు మీ కోసం' పేరుతో కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.

# ఈ నెల 9న దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న సార్వత్రిక సమ్మెను, గ్రామీణ నిరసనలను జయప్రదం చేయండి

**- తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి కొండమడుగు నర్సింహ పిలుపు**





**భువనగిరి, తెలంగాణ సేన న్యూస్:** ఈనెల 9 దేశవ్యాప్తంగా కార్మిక, కర్షక, వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సార్వత్రిక సమ్మెను, గ్రామీణ ప్రాంతాల్లో నిరసన కార్యక్రమాలలో కార్మికులు, కర్షకులు, వ్యవసాయ కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి కొండమడుగు నర్సింహ పిలుపునిచ్చారు. గురువారం సుందరయ్య భవన్ భువనగిరిలో జిల్లా అధ్యక్షులు బొల్లు యాదగిరి అధ్యక్షత జరిగిన వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఆఫీసు బేరర్స్ సమావేశంలో నర్సింహ పాల్గొని మాట్లాడుతూ దేశంలో వ్యవసాయ కార్మికుల, గ్రామీణ పేదల శ్రమను కార్పొరేట్ శక్తుల లాభాల కోసం పాలకులు తాకట్టు పెడుతున్నారని విమర్శించారు. 2014 నుండి అధికారంలో ఉన్న మోదీ ప్రభుత్వం పరిశ్రమలతో పాటు, వ్యవసాయ రంగంలోను అనేక ప్రతికూలమైన విధానాలను అమలు చేస్తోందని అన్నారు. కోవిడ్ సమయంలో ప్రవేశపెట్టిన మూడు వ్యవసాయ చట్టాలు, కార్మిక కోడ్‌లు వంటి చర్యలు ప్రజా వ్యతిరేకమైనవని అన్నారు. చరిత్రాత్మక ఉద్యమంతో వాటిని మోదీ ప్రభుత్వం పక్కనపెట్టి దొడ్డిదారిన మరోరూపంలో అమలకు పూనుకుంటుందని విమర్శించారు. కార్మిక కోడ్‌లు ద్వారా కార్మికుల హక్కులు కాలరాసి, పారిశ్రామిక యజమానులకు అధికారాలు ఇవ్వడానికి ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. గ్రామీణ ఉపాధి హామీ పథకం పటిష్టం చేయడానికి బదులు నిధులు తగ్గిస్తూ ఉపాధి హామీని ఉరితీస్తున్నారని అన్నారు. పని దినాలను 200కి పెంచాలన్న డిమాండ్‌ను పట్టించుకోవటం లేదని, రోజు కూలీ రూ.600 గా నిర్ణయించాలనె డిమాండ్ మోదీ ప్రభుత్వానికి చెవిటి వాడి ముందు శంఖం ఊదదినట్లు ఉందని అన్నారు. పార్లమెంట్ స్టాండింగ్ కమిటీనే సంవత్సరానికి 150 రోజులు పని కల్పించాలని, వేతనం పెంచాలని, ఆధార్ అనుసంధానం తప్పనిసరి వద్దు అని చెప్పిన మోదీ సర్కార్ వీటిని పట్టించుకోవడంలేదని విమర్శించారు.

గ్రామీణ ఉపాధి, ఆహార భద్రత, గృహ హక్కు, విద్యుత్ ప్రైవేటీకరణ వ్యతిరేకత, దళిత, ఆదివాసీ, మహిళా హక్కులు, కౌలురైతులకు గుర్తింపు, మద్దతు ధరకై కేంద్ర ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలనే డిమాండ్లతో నిర్వహిస్తున్న సమ్మెలో, గ్రామీణ నిరసన కార్యక్రమాలలో అన్ని వర్గాల ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనాలని జయప్రదం చేయాలని నర్సింహ కోరారు. ఇంకా ఈ సమావేశంలో రాష్ట్ర కమిటీ సభ్యులు జెల్లెల పెంటయ్య, గంగాదేవి సైదులు, రాచకొండ రాములమ్మ, జిల్లా ఉపాధ్యక్షులు పల్లెర్ల అంజయ్య, జూకంటి పౌలు, జిల్లా సహాయ కార్యదర్శులు సిరిపంగి స్వామి, గుంటోజి శ్రీనివాసాచారి, సల్లూరి కుమార్, కూకుట్ల చొక్కాకుమారి తదితరులు పాల్గొన్నారు.

# ఈ టీ అందరికీ మంచిది కాదట ఎవరికి పడదో ఎందుకు తాగకూడదో ఇప్పుడే తెలుసుకోండి



పుల్లటి వాటితో పడని వాళ్లు జాగ్రత్తగా ఉండాలి. కొందరికి నిమ్మకాయ, పుల్లటి రుచులు పడవు. తిన్న వెంటనే చర్మం ఎర్రగా అవ్వడం, పొడిబారడం, ఊపిరి తీసుకోవడంలో కష్టం కలగడం లాంటివి జరగవచ్చు. ఇది అలెర్జీ అని గుర్తుపెట్టుకోవాలి. అలాంటి వాళ్లు నిమ్మకాయ టీ తాగితే ఒంట్లో సమస్యలు ఎక్కువ అవుతాయి. ఎసిడిటీతో బాధపడుతున్నవారు.. పొట్టలో మంట ఎక్కువగా ఉండేవాళ్లు నిమ్మకాయ టీ తాగితే ఆ మంట ఇంకా ఎక్కువయ్యే ఛాన్స్ ఉంది. దానివల్ల జిడ్డుగా అనిపించడం, బాగోలేనట్టు ఉండటం లాంటి ఇబ్బందులు ఎక్కువ అవుతాయి. నిమ్మకాయలో ఉండే పులుపు పొట్టలో మంటను పెంచుతుంది. పళ్లు బలహీనంగా ఉన్నవాళ్లు ఈ టీ తాగకూడదు. నిమ్మరసంలో ఉండే పులుపు నిమ్మకాయ టీలో కూడా ఉంటుంది. దాని ఎఫెక్ట్ నేరుగా పళ్ల మీద ఉండే పొర (ఎనామిల్) మీద పడుతుంది. దీనివల్ల పళ్లు బలహీనంగా అవ్వడం, తియ్యటివి, చల్లటివి తింటే నొప్పి రావడం లాంటి సమస్యలు వస్తాయి. ముందే పళ్లు బాగోలేకపోతే ఈ టీ తాగడం వల్ల ఈ సమస్యలు ఇంకా ఎక్కువయ్యే అవకాశం ఉంది. మైగ్రేన్ తలనొప్పి ఉన్నవాళ్లు ఇది తాగితే మంచిది కాదు. నిమ్మకాయ టీలో ఉండే టైరమైన్ అనే పదార్థం కొందరికి మైగ్రేన్ తలనొప్పి వచ్చేలా చేస్తుంది. మైగ్రేన్ ఉన్నవాళ్లు ఇది తాగితే తలనొప్పి ఎక్కువ అవుతుంది. దానివల్ల రోజు చేసే పనుల్లో కూడా ఇబ్బంది వస్తుంది. పేగులో పుండ్లు (అల్సర్లు) ఉన్నవాళ్లు నిమ్మకాయ టీ తాగితే మంట, నొప్పి ఎక్కువ అవుతాయి. నిమ్మకాయలో ఉండే పులుపు ఆ పుండ్లను బాగా ఇబ్బంది పెడుతుంది. దీని వల్ల మరింత అసౌకర్యం కలగవచ్చు. కిడ్నీలో రాళ్లు ఉన్నవాళ్లు జాగ్రత్తగా ఉండాలి. నిమ్మకాయ టీలో ఉండే ఆక్సలేట్ అనే పదార్థం కిడ్నీలో మళ్లీ రాళ్లు వచ్చేలా చేయొచ్చు. ఇప్పటికే రాళ్ల సమస్య ఉన్నవారికి ఇది తీవ్రమైన సమస్యలకూ దారితీయవచ్చు. వ్యర్థాల ఉత్పత్తి శరీరంలో పెరిగి అవి బయటికి వెళ్ళకుండా నిలిచిపోవచ్చు. గర్భిణీ స్త్రీలకు అంత మంచిది కాదు. గర్భంతో ఉన్నప్పుడు ఒంట్లో చాలా మార్పులు వస్తాయి. అప్పుడు కొన్ని తింటే బాగోదు. నిమ్మకాయ టీ అలాంటి వాటిలో ఒకటి. ఇది అజీర్ణం, కీళ్ల నొప్పులు, వాంతులు లాంటి సమస్యలు తెస్తుంది. అందుకే గర్భిణులు డాక్టర్ సలహా తీసుకోకుండా ఈ టీని తాగకూడదు. నిద్ర పట్టని వాళ్లకు ఇది అంత మంచిది కాదు. నిమ్మకాయ టీ తాగిన తర్వాత నిద్ర సరిగ్గా రాకపోవచ్చు. దానిలో ఉండే కొన్ని పదార్థాలు నిద్రకు ఇబ్బంది కలిగిస్తాయి. ముఖ్యంగా రాత్రిపూట తాగితే మంచి నిద్ర రాదు. దీర్ఘకాలంగా చూస్తే ఇది మానసిక అలసటకు దారి తీస్తుంది. ఆరోగ్యం కోసం తాగే నిమ్మకాయ టీ కొన్నిసార్లు మంచిది కాదు. పైన చెప్పిన సమస్యలు ఉన్నవాళ్లు తప్పకుండా డాక్టర్ ను సంప్రదించి ఈ టీని తాగాలి.



# రోజూ ఉదయాన్నే గిన్నెడు దానిమ్మ గింజలు తింటే మీ ఆయుష్షు రెట్టింపు

ఆరోగ్యానికి మేలు చేసే పండ్లలో దానిమ్మ ముఖ్యమైనది. ఇది రక్త ప్రసరణకు, గుండె ఆరోగ్యానికి చాలా మంచిది. దానిమ్మలో యాంటీఆక్సిడెంట్లు, విటమిన్లు, పోషకాలు పుష్కలంగా ఉంటాయి. దానిమ్మ ఆరోగ్యకరమైన పండు మాత్రమే కాదు సమతుల్య ఆహారం కూడా. రోగనిరోధక శక్తికి చాలా ముఖ్యమైన పండు. అందుకే దానిమ్మ అత్యంత.. దానిమ్మ ఆరోగ్యానికి ఎన్నో రకాలుగా మేలు చేస్తుంది. ఇది రక్త ప్రసరణకు, గుండె ఆరోగ్యానికి చాలా మంచిది. దానిమ్మలో యాంటీఆక్సిడెంట్లు, విటమిన్లు, పోషకాలు పుష్కలంగా ఉంటాయి. దానిమ్మ ఆరోగ్యకరమైన పండు మాత్రమే కాదు సమతుల్య ఆహారం కూడా. రోగనిరోధక శక్తికి చాలా ముఖ్యమైన పండు. అందుకే దానిమ్మ అత్యంత ఆరోగ్యకరమైన, పోషకమైన పండ్లలో ఒకటిగా పరిగణిస్తారు. ప్రతిరోజూ గిన్నె దానిమ్మ విత్తనాలు తింటే ఆరోగ్యానికి ఎంతో మేలు జరుగుతుందని ఆరోగ్య నిపుణులు అంటున్నారు. ఇది రోగనిరోధక శక్తిని పెంచుతుంది. చర్మ కాంతిని మెరుగుపరుస్తుంది. పేగు ఆరోగ్యాన్ని ప్రోత్సహిస్తుంది. దీనిలోని ఫైబర్, పోషకాలు గుండె ఆరోగ్యం, వాపు, జీర్ణక్రియపై సానుకూల ప్రభావాలను చూపుతాయి. దానిమ్మపండు పేగులకు మంచి ఆహారం. ఇందులో విటమిన్ సి పుష్కలంగా ఉండటం వల్ల ఇది రోగనిరోధక శక్తిని పెంచడంలో సహాయపడుతుంది. జలుబు, ఇన్ఫెక్షన్లను దూరంగా ఉంచుతుంది. యాంటీఆక్సిడెంట్లు అధికంగా ఉండటం వల్ల ఇది చర్మంపై ప్రయోజనకరమైన ప్రభావాన్ని చూపుతుంది. ఇందులో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇది పేగులకు ఆరోగ్యానికి దోహదం చేస్తుంది. ముఖ్యంగా దానిమ్మపండ్లలో ప్యూనికాలాజిన్లు, ఆంథోసైనిన్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి శరీరాన్ని ఫ్రీ రాడికల్ నష్టం, ఆక్సీకరణ ఒత్తిడి నుంచి రక్షిస్తాయి. దానిమ్మలోని పాలీఫెనాల్స్ శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్లుగా పనిచేస్తాయి. వాపును తగ్గిస్తాయి.కణాలను దెబ్బతినకుండా కాపాడుతాయి. దానిమ్మ రసం రక్త ప్రసరణను మెరుగుపరుస్తుంది. దాని శోథ నిరోధక లక్షణాల కారణంగా ధమనులలో కొలెస్ట్రాల్ పేరుకుపోకుండా నిరోధించడంలో సహాయపడుతుంది. దానిమ్మపండు కొలెస్ట్రాల్ స్థాయిలను మెరుగుపరచడం, రక్తపోటును తగ్గించడం, ధమనుల్లో ఫలకం ఏర్పడకుండా నిరోధించడం ద్వారా గుండె ఆరోగ్యంపై సానుకూల ప్రభావాన్ని చూపుతుంది.

# ప్రజల సమస్యపై నిరంతరం పోరాటం చేసిన యాదగిరి యుగంధర్

**అనారోగ్యంతో అకాల మరణం**



**కొత్తగూడ తెలంగాణ సేన. :** మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండలానికి చెందిన ప్రజలే తన ప్రాణం... వారి హక్కులను కాలరాస్తున్న వారిని ఎదిరించి... ప్రశ్నించి... వారికి స్వప్నికానికి పోరాటాలు సల్పిన మహా యోధుడు సిపిఐ న్యూ డెమోక్రసీ చెందిన కామ్రేడ్... యాదగిరి యుగంధర్ అకాల మరణం పొందాడని తెలియజేయుటకు చింతిస్తున్నాం... యాదగిరి యుగంధర్ మరణం ఈ ప్రాంత ప్రజలకు తీరని లోటు.... ఆయన కుటుంబానికి ఆ భగవంతుడు మనో ధైర్యాన్ని కల్పించాలని ప్రార్థిస్తూ.... ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాను. 1. కొత్తగూడ మండల కేంద్రంలో జీఎల్ నగర ఏర్పాటుకు ప్రధాన భూమిక పోషించిన- యోధుడు యాదగిరి యుగంధర్ ,2. ప్రజల కోసం తన కుటుంబాని కంటే ఎక్కువ తపన పడిన మహా మనిషి- యాదగిరి యుగంధర్ .,3. ఈ ప్రాంత ప్రజల కోసం పోడు భూముల కోసం అహర్నిశలు కృషి చేసి పోలీసులను సైతం ఎదిరించి నిలబడి పోడు భూములు అందించిన ప్రజల మనిషి గా పేరుందిన యాదగిరి యుగంధర్ . తాను నమ్మిన సిద్ధాంతం కోసం నిరంతరంగా పనిచేసిన యోధుడు అంచెలంచెలుగా సిపిఐ( ఎంఎల్) న్యూ డెమోక్రసీ పార్టీ అనుబంధ సంఘమైన రైతు సంఘం రాష్ట్ర నాయకులుగా పార్టీ మండల నాయకులుగా ఎదిగాడు

# హైలెవల్ బ్రిడ్జి వంతెనకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే దొంతి



**నర్సంపేట డివిజన్ ప్రతినిధి తెలంగాణ సేన :** మండలం గురిజాల గ్రామంలో పెద్దం చెరువు వద్ద శిథిలావస్థలోనున్న గురిజాల నుండి నర్సంపేట పట్టణానికి వెళ్లే ప్రధాన రహదారి మార్గంలో లోలెవల్ వంతెన స్థానంలో 3.20 కోట్ల రూపాయలతో హైలెవల్ బ్రిడ్జి నిర్మాణం కొరకు నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి గురువారం కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేయడం పట్ల "గురిజాల ఉద్యోగుల ఐక్యవేదిక" వ్యవస్థాపక అధ్యక్షులు గొలనకొండ వేణు, ప్రధాన కార్యదర్శి చుక్క రాజేందర్ గౌడ్ హర్షం వ్యక్తం చేశారు. గత కొన్ని సంవత్సరాల నుండి పెద్దం చెరువు లోలెవల్ వంతెన ప్రమాదకర పరిస్థితులలో నీటి ఉధృతితో రాక పోకలు నిలిచిపోయి ఆరు గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని వారు గుర్తు చేశారు. ఎమ్మెల్యే దొంతి శంకుస్థాపనతో ఆ కష్టాలు తీరానున్నాయని తెలిపారు. అదే విధంగా గురిజాల గ్రామం నుండి కోనాపురం వెళ్ళుటకు గ్రామ ప్రజలు, రైతులు రోడ్డు లేక అవస్థలు పడేవారని, దాన్ని కూడా మహేశ్వరం క్రాస్ నుండి గురిజాల, ఎంపీటీసీ రోడ్ మీదుగా కోనాపురం వెళ్ళుటకు 3.10 కోట్లతో బీటీ రోడ్డుకు కూడా శంకుస్థాపన చేయడం వారు సంతోషం వెలిబుచ్చారు. గురిజాల గ్రామంలోఇంకా సీసీ రోడ్లు కాక మిగిలిపోయిన వీధులన్నీ వర్షా కాలంలో బురదమయం అయ్యి ఆ వాడ ప్రజలు చాలా భాధలు పడుతున్నారని, వాటన్నిటినీ కూడా పెద్ద మనస్సుతో సీసీ రోడ్లు వేయిస్తే మరింత సంతోష పడుతామని ఎమ్మెల్యే మాధవరెడ్డికి వేణు, రాజేందర్ గౌడ్ విజ్ఞప్తి చేశారు.

# బిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం

**వివిధ పార్టీల నుండి బిఆర్ఎస్ పార్టీలో చేరికలు**



**నర్సంపేట డివిజన్ తెలంగాణ సేన :** ముత్యాలమ్మ తండా, చంద్రాయపల్లి, గురజాల గ్రామాల నుంచి పలు కుటుంబాలు మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ సమక్షంలో చేరికలు ఈ సందర్భంగా మాట్లాడుతూ.... నేను తెచ్చిన నిధులతోనే నియోజకవర్గంలో బ్రిడ్జిలు, చెక్ డ్యాంలు ,బీటీ రోడ్ల నిర్మాణ పనులు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేస్తున్నా గెలిచినా ఎమ్మెల్యే...నేను తెచ్చిన జీఓ లు దొంగ జీవోలు అన్న ఎమ్మెల్యే నేడు అదే నిధులతో రోడ్లు వేసి ప్రారంభోత్సవాలు ఎలా చేస్తున్నారో ప్రజలకు చెప్పాలి.. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో అభివృద్ధిపై ప్రజలు నిలదీస్తారని హడావుడిగా శంకుస్థాపనలు ప్రారంభోత్సవాలు చేస్తున్నారు... ఎన్నికల జిమ్మిక్కుల కోసమే కాంగ్రెస్ నాయకులు సంక్షేమ పథకాలు రైతు భరోసా,ఇందిరమ్మ ఇండ్లు.. శిలాఫలకాలు, జీవోలు,ఏజెన్సీ పేరు లేకుండానే శంకుస్థాపనలు ప్రారంభోత్సవాలు చేయాల్సిన అవసరం ఏముందో చెప్పాలి...అభివృద్ధి అంటే లాభం వచ్చే రోడ్ల పనులు మాత్రమే చేయడం కాదు అసంపూర్తిగా ఉన్న రోడ్లు మరియు ఇతర పనులను కూడా పూర్తి చేయాలి...తండాలకు గ్రామపంచాయతీలకు నేను తీసుకువచ్చిన రోడ్లను రద్దు చేసిన ఎమ్మెల్యే వాటి పనులను వెంటనే ప్రారంభించాలి.. గోదావరి నీటిని మాదన్నపేట చెరువుతో అనుసంధానం చేసి ఈ ప్రాంత రైతుల ,వ్యవసాయ అభివృద్ధికి పనిచేసినా.. పేద ప్రజల వైద్యం విద్యా కోసం, మెడికల్ కళాశాలను,జిల్లా హాస్పిటల్, తీసుకువచ్చిన దాన్ని కాపాడుకునే దిక్కు లేకుండా పోయింది..లి మెడికల్ కళాశాలలో ఉద్యోగాల పేరుతో దందాలు చేస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు.. రైతులకు ,మహిళలకు, వృద్ధులకు బాకీ ఉన్న సొమ్మును చెల్లించి నాకే ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఓట్లు అడగాలి..గత ఎన్నికల్లో నాకోసం కష్టపడి పనిచేసిన ప్రతి కార్యకర్తను నాయకున్నీ రానున్న ఎన్నికల్లో గెలిపించే పూర్తి బాధ్యత నాది.. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు, మాజీ ఎంపీపీ, మాజీ జెడ్పిటిసి, మండల పార్టీ కార్యదర్శి, క్లస్టర్ బాధ్యులు, మండల నాయకులు, మాజీ సర్పంచ్లు, మాజీ ఎంపీటీసీలు, గ్రామ పార్టీ అధ్యక్షులు, వివిధ అనుబంధ సంఘాల అధ్యక్షులు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు...

# ఈనెల 9న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయండి

**సిఐటియు జూబ్లీహిల్స్ జోన్ కన్వీనర్ జె స్వామి**



**తెలంగాణ సేన న్యూస్ /: జూబ్లీహిల్స్ కాంసెన్సీ** :రహమత్ నగర్ డివిజన్ భవన నిర్మాణ కార్మిక సంఘం సిఐటియు కమిటీ ఆధ్వర్యంలో ఈ నెల 9న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని ఉదయం 9 గంటలకి ఎస్పిఆర్ హిల్స్ చౌరస్తాలో కరపత్రం రిలీజ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి సిఐటియు జూబ్లీహిల్స్ జోన్ కన్వీనర్ జె స్వామి హాజరై మాట్లాడుతూ కార్మిక వర్గం ఎన్నో పోరాటాల ద్వారా సాధించుకున్న 29 కార్మిక చట్టాలను కేంద్ర బిజెపి ప్రభుత్వం వాటిని రద్దుచేసి వాటి స్థానంలో నాలుగు లేబర్ కోడ్లను ముందుకు తెచ్చింది. పారిశ్రామిక సంబంధాల కోడ్ ద్వారా పిక్స్ టర్మ్ ఎంప్లాయిమెంట్ ను చట్టబద్ధం చేసి రెగ్యులర్ ఉద్యోగుల ఉద్యోగ భద్రత కు ముప్పు తెచ్చింది.ఈ కోడ్ ట్రేడ్ యూనియన్ లను ఉద్యోగుల కార్మికుల సంఘటితశక్తిని బలహీనం చేస్తుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే భవన నిర్మాణ రంగంలో పనిచేసే కార్మికులకి లేబర్ డిపార్ట్మెంట్ నుంచి (బి వో సి డబ్ల్యూ) కార్డు ద్వారా వచ్చే బెనిఫిట్స్ ని కార్మికులకు అందకుండా ఆ యొక్క స్కీం ని ప్రైవేటు ఇన్సూరెన్స్ కంపెనీలకు అప్పజెప్పాలి అనే ప్రయత్నం చేస్తుంది.కాబట్టి తక్షణమే వీటన్నిటిని.ఉపసంహరించుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో జె స్వామి (కన్వీనర్) సిఐటియు జూబ్లీహిల్స్ జోన్,డివిజన్ అధ్యక్షులు,బి లక్ష్మణ్ ప్రధాన కార్యదర్శి,బి దేవదాస్ నాయకులు బి.బాలయ్య, వెంకటేష్.పెద్దకూరయ్య సత్యనారాయణ,అశోక్,తదితరులు పాల్గొన్నారు.

# భూక్య సంతోష్ నాయక్ ని సన్మానించిన ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య



**ఆలేరు, తెలంగాణ సేన న్యూస్:** యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండలానికి చెందిన భూక్య సంతోష్ నాయక్ గారు ఇటీవల కాలంలో లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గా ఎన్నికవ్వడం జరిగింది ఆర్టి విషయాన్ని తెలుసుకున్న ప్రభుత్వ విప్పు ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలన్న గారు ఘనంగా సన్మానించడం జరిగింది, మా ఆలేరు బిడ్డ రాష్ట్రస్థాయిలో ఉండడం మాకు గర్వకారణం అని తెలియజేశారు, తమ్ముడు ప్రజా సమస్యలపై నిత్యం పోరాడుతూ, విద్యార్థులను చదువు వైపు ప్రోత్సహిస్తూ, ప్రతి సమస్యపై చురుకుగా స్పందిస్తూ ప్రజా సమస్యలపై నిత్యం పోరాటం చేస్తున్నటువంటి తమ్మునికి ఆర్థిక శుభాకాంక్షలు తెలియజేశారు, భవిష్యత్తులో మరింత స్థాయిలో ఎదగాలని ఆశీర్వదించారు, ఈ కార్యక్రమంలో మదర్ డైరీ చైర్మన్ మధుసూదన్ రెడ్డి గారు, ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ చైతన్యమహేందర్ రెడ్డి గారు, తుర్కపల్లి తాసిల్దార్ దేశ్యా నాయక్ గారు,తుర్కపల్లి మండల పార్టీ అధ్యక్షులు శంకర్ నాయక్ గారు, వర్కింగ్ ప్రెసిడెంట్ భాస్కర్ రెడ్డి గారు,మరియు ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## జీఎస్టీ వసూళ్లు రూ.1.84 లక్షల కోట్లు



జీఎస్టీ వసూళ్లు మరింత పెరిగాయి. గత నెలకుగాను రూ.1.84 లక్షల కోట్ల జీఎస్టీ వసూలైనట్టు కేంద్ర ప్రభుత్వం తాజాగా వెల్లడించింది. క్రితం ఏడాది ఇదే నెలలో వసూలైన రూ.1,73,813 కోట్లతో పోలిస్తే 6.2 శాతం అధికమయ్యాయి. మే నెలలో వసూలైన రూ.2.01 లక్షల కోట్లతో పోలిస్తే భారీగా తగ్గాయి. న్యూఢిల్లీ, జూలై 1 : జీఎస్టీ వసూళ్లు మరింత పెరిగాయి. గత నెలకుగాను రూ.1.84 లక్షల కోట్ల జీఎస్టీ వసూలైనట్టు కేంద్ర ప్రభుత్వం తాజాగా వెల్లడించింది. క్రితం ఏడాది ఇదే నెలలో వసూలైన రూ.1,73,813 కోట్లతో పోలిస్తే 6.2 శాతం అధికమయ్యాయి. మే నెలలో వసూలైన రూ.2.01 లక్షల కోట్లతో పోలిస్తే భారీగా తగ్గాయి. జీఎస్టీ అమలులోకి వచ్చిన తర్వాత ఈ ఏడాది ఏప్రిల్ నెలలో రూ.2.37 లక్షల కోట్ల మేర జీఎస్టీ వసూలయ్యాయి.దీంట్లోభాగంగా జూన్ నెలలో వసూలైన రూ.1.84 లక్షల కోట్లతో దేశీయ లావాదేవీలు 4.6 శాతం అధికమై రూ.1.38 లక్షల కోట్లు నమోదు కాగా, దిగుమతి చేసుకునే వస్తువులపై విధించే జీఎస్టీ 11.4 శాతం ఎగబాకి రూ.45,690 కోట్లకు చేరుకున్నాయి. ఈ జీఎస్టీ వసూళ్లలో స్థూల సెంట్రల్ జీఎస్టీ కింద రూ.34,558 కోట్లు, స్టేట్ జీఎస్టీ కింద రూ.43,268 కోట్లు, ఇంటిగ్రేటెడ్ జీఎస్టీ కింద రూ.93,280 కోట్లు వసూలయ్యాయి. దీంతోపాటు సెస్ రూపంలో రూ.13,491 కోట్లు వసూలయ్యాయి. రిఫండ్ రూపంలో రూ.25,491 కోట్లు చెల్లించింది.

## ఓలా రద్దీ సమయాల్లో రేట్లు పెంచుకోవచ్చు..



క్యాబ్ సర్వీస్ సంస్థలకు కేంద్రం గుడ్ న్యూస్  వంటి ఆన్‌లైన్ క్యాబ్ సర్వీసుల సంస్థలకు కేంద్ర ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పిందిరద్దీ సమయాల్లో రేట్లు పెంచుకోవచ్చు.. క్యాబ్ సర్వీస్ సంస్థలకు కేంద్రం గుడ్ న్యూస్ ఓలా  వంటి ఆన్‌లైన్ క్యాబ్ సర్వీసుల సంస్థలకు కేంద్ర ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది. రద్దీ సమయాల్లో రేట్లు పెంచుకునేందుకు అనుమతించింది. మోటారు వాహన అగ్రిగేటర్ గైడ్‌లైన్స్‌ను రోడ్డు, రవాణా, రహదారుల మంత్రిత్వ శాఖ మంగళవారం విడుదల చేసింది.ఈ కొత్త మార్గదర్శకాల ప్రకారం.. క్యాబ్ అగ్రిగేటర్లు రద్దీ సమయాల్లో బేస్ ఛార్జీ కంటే రెండు రెట్ల వరకు ధరను పెంచుకోవచ్చు. గతంలో ఇది 1.5 రెట్లుగా ఉండేది. ఇప్పుడు దాన్ని రెండు రెట్లకు పెంచారు. అలాగే విపరీతమైన రద్దీ ఉంటే సర్ ఛార్జ్‌ను 200 శాతం పెంచుకునే వీలు కల్పించింది. అయితే, మూడు కిలోమీటర్లలోపు ప్రయాణించే వారికి అదనపు ఛార్జీలు వసూలు చేయకూడదని షరతు పెటింది. అంతేకాదు డ్రైవర్ కారణం లేకుండా రైడ్‌ను రద్దు చేస్తే రూ.100కు మించకుండా లేదా పది శాతం జరిమానా (ఏది తక్కువైతే అది) విధించవచ్చు. రైడ్ వాహనాలకు స్టేట్ కంట్రోల్ సెంటర్లకు అనుసంధానించిన లొకేషన్ ట్రాకింగ్ పరికరాలు తప్పనిసరిగా ఉండాలి

## మధ్యతరగతి ప్రజలకు జీఎస్టీ రిలీఫ్..



**ఆ వస్తువులపై పన్ను తగ్గించే యోచనలో కేంద్రం..?** ఎ ఈ ఏడాది ఆరంభంలో ఆదాయపన్నులో రాయితీలతో వేతన జీవులకు కొంత ఊరట కల్పించిన కేంద్ర ప్రభుత్వం తాజాగా మరో శుభవార్త చెప్పేందుకు సిద్ధమవుతోంది. మధ్యతరగతి ప్రజలకు జీఎస్టీ రిలీఫ్.. ఆ వస్తువులపై పన్ను తగ్గించే యోచనలో కేంద్రం..?ఎ ఈ ఏడాది ఆరంభంలో ఆదాయపన్నులో రాయితీలతో వేతన జీవులకు కొంత ఊరట కల్పించిన కేంద్ర ప్రభుత్వం తాజాగా మరో శుభవార్త చెప్పేందుకు సిద్ధమవుతోంది. నిత్యావసర వస్తువులపై వస్తు, సేవల పన్ను (జీఎస్టీ) భారాన్ని తగ్గించాలని (%+ూ =వశ్రీఅవట%) యోచిస్తున్నట్లు తెలిసింది. మధ్యతరగతి (%వీఱఎంశ్రీవ జశ్రీఝం౦%), తక్కువ ఆదాయం కలిగిన కుటుంబాలు ఎక్కువగా వినియోగించే వస్తువులపై ప్రస్తుతం 12 శాతంగా ఉన్న జీఎస్టీ శ్లాబును పూర్తిగా తొలగించడం లేదా ఈ శ్లాబులోని పలు వస్తువులను 5 శాతం శ్లాబులోకి మార్చడం వంటి ప్రతిపాదనలను కేంద్రం పరిశీలిస్తున్నట్లు సంబంధిత వర్గాలు తాజాగా వెల్లడించాయి.టూత్‌పేస్ట్, టూత్ పౌడర్, గొడుగులు, కుట్టు మిషన్లు, ప్రెజర్ కుక్కర్లు, వంట పాత్రలు, గీజర్‌లు, తక్కువ సామర్థ్యం కలిగిన వాషింగ్ మెషీన్లు, ఎలక్ట్రిక్ ఐరన్ బాక్స్‌లు, సైకిళ్లు, రూ.1,000 కంటే ఎక్కువ ధర ఉన్న రెడీమేడ్ దుస్తులు, రూ.500 నుంచి రూ.1,000 మధ్య గల చెప్పులు, స్టేషనరీ వస్తువులు, వ్యాక్సిన్‌లు, సిరామిక్ టైల్స్, వ్యవసాయ ఉపకరణాలు వంటివి జీఎస్టీ తగ్గింపు జాబితాలో ఉన్నట్లు సదరు వర్గాలు తెలిపాయి. ఈ నిర్ణయం అమలైతే ప్రతిపాదిత జాబితాలోని వస్తువులు తక్కువ ధరకే అందుబాటులోకి రానున్నాయి. ఈ కారణంగా పేద, మధ్య తరగతి కుటుంబాలపై కొంత భారం తగ్గనుందిఈ మార్పుల వల్ల ప్రభుత్వ ఖజానాపై సుమారు రూ. 40,000 కోట్ల నుంచి రూ. 50,000 కోట్ల భారం పడొచ్చని అంచనా. అయినప్పటికీ, ధరలు తగ్గితే వినియోగం పెరిగి, దీర్ఘకాలంలో పన్ను వసూళ్లు పెరుగుతాయని ప్రభుత్వం భావిస్తోంది. జీఎస్టీ రేట్లను హేతుబద్ధీకరిస్తామని ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ కూడా ఇటీవలే పరోక్షంగా సంకేతాలిచ్చిన విషయం తెలిసిందే. రాబోయే 56వ జీఎస్టీ కౌన్సిల్ సమావేశంలో తుది నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. ఈ నెల చివర్లో జీఎస్టీ సమావేశం జరగొచ్చని సదరు వర్గాలు సూచిస్తున్నాయి

## త్వరలో 'హీరో' ఐపీవో




ప్రముఖ వాహన విడిభాగాల సంస్థ హీరో మోటర్స్ స్టాక్ మార్కెట్లో లిస్ట్ కావడానికి సిద్ధమవుతున్నది. రూ.1,200 కోట్ల నిధుల సమీకరణే లక్ష్యంగా మార్కెట్ నియంత్రణ మండలి సెబీకి డ్రాఫ్ట్ పేపర్లను సైతం అందించింది. వీటిలో రూ.800 కోట్లు తాజా ఈక్విటీ షేర్లను జారీ చేయడం ద్వా ప్రముఖ వాహన విడిభాగాల సంస్థ హీరో మోటర్స్ స్టాక్ మార్కెట్లో లిస్ట్ కావడానికి సిద్ధమవుతున్నది. రూ.1,200 కోట్ల నిధుల సమీకరణే లక్ష్యంగా మార్కెట్ నియంత్రణ మండలి సెబీకి డ్రాఫ్ట్ పేపర్లను సైతం అందించింది. వీటిలో రూ.800 కోట్లు తాజా ఈక్విటీ షేర్లను జారీ చేయడం ద్వారా సేకరించనున్న సంస్థ.. మరో రూ.400 కోట్ల నిధులు ప్రమోటర్లకు చెందిన షేర్లను ఆఫర్ ఫర్ సేల్ రూట్‌లో విక్రయించడం ద్వారా సమీకరించాలని యోచిస్తున్నది.ఆఫర్ ఫర్ సేల్ రూట్‌లో ఓపీ ముంజల్ హోల్డింగ్స్‌కు చెందిన రూ.390 కోట్ల షేర్లను విక్రయించనుండగా, భాగ్యోడే ఇన్వెస్ట్‌మెంట్స్, హీరో సైకిల్‌కు చెందిన చెరో రూ.5 కోట్ల విలువైన షేర్లను అమ్మేయనున్నారు. ఇలా సేకరించిన నిధుల్లో రూ.285 కోట్లను రుణాలను తిరిగి చెల్లించడానికి, మరో రూ.237 కోట్లను ఉత్తరప్రదేశ్‌లో ఉన్న ప్లాంట్ సామర్థ్యాన్ని పెంచడానికి వినియోగించనున్నారు. ప్రస్తుతం సంస్థకు భారత్‌తోపాటు బ్రిటన్, థాయిలాండ్‌లో ఆరు ఉత్పత్తి కేంద్రాలు ఉన్నాయి.

# భారతీయ రైల్వే సూపర్ యాప్ 'రైల్ వన్' వచ్చేసింది..!




**ఇకపై అన్నిసేవలు ఒకేచోట..!** ఎ భారతీయ రైల్వే కొత్త యాప్ 'రైల్ వన్' యాప్‌ని ప్రారంభించింది. ప్రయాణికులకు ఒకేచోట అన్ని సౌకర్యాలు కల్పించే లక్ష్యంతో సూపర్ యాప్‌ని తీసుకువచ్చింది. భారతీయ రైల్వే కొత్త యాప్ 'రైల్ వన్' యాప్‌ని ప్రారంభించింది. ప్రయాణికులకు ఒకేచోట అన్ని సౌకర్యాలు కల్పించే లక్ష్యంతో సూపర్ యాప్‌ని తీసుకువచ్చింది. ఐఆర్‌సీటీసీ రిజర్వ్‌డ్, అన్‌రిజర్వ్‌డ్, ప్లాట్‌ఫామ్ టికెట్లను బుక్ చేసుకోవడంతో పాటు పీఎన్ఆర్ స్టేటస్, రైలు స్టేటస్ ట్రాక్, కోచ్ పొజిషన్, రైల్ మదద్ సేవలు అందించడంతో పాటు అభిప్రాయాలను సైతం ఒకే యాప్ ట్రాక్ చేయనున్నది. స్పష్టమైన ఇంటర్‌ఫేస్ యూజర్లకు మరింత మెరుగైన అనుభవం అందించేందుకు యాప్‌ని పరిచయం చేరసింది. భారతీయ రైల్వే వివిధ అన్ని సేవలను ఒకే చోట ఏకీకృతం చేస్తుంది.కొత్త రైల్ వన్ యాప్ గూగుల్ ప్లే స్టోర్, ఐఓఎస్ యాప్ స్టోర్ డౌన్‌లోడ్ చేరసుకునేందుకు అందుబాటులో ఉన్నది. గతంలో భారతీయ రైల్వేల సేవలకు వివిధ యాప్స్ ఉండేవి. దాంతో అన్ని పాస్‌వర్డ్‌లను గుర్తుంచుకోవడం ఇబ్బందికరంగా ఉండేది. ఈ యాప్‌తో ఒకేసారి సైన్ ఇన్ అవడంతో ఎక్కువ పాస్‌వర్డ్‌లు గుర్తుంచుకోవాల్సిన పని తప్పింది. యూజర్లు యాప్‌ను డౌన్‌లోడ్ చేసిన తర్వాత ప్రస్తుతం ఉన్న రైల్ కనెక్ట్ లేదంటే యూటీఎస్ఆన్‌మొబైల ఐడీని ఉపయోగించి లాగిన్ అవ్వొచ్చు.ఎం-పిన్, బయోమెటిక్ ద్వారా అకౌంట్స్‌ను యాక్సెస్ చేసుకోవచ్చు. ఎంక్వైరీ కోసం మొబైల్ నంబర్/ఓటీపీ అథంటికేషన్ ద్వారా గెస్ట్ యాక్సెస్ సైతం అందుబాటులో ఉంది. ప్రస్తుతం ప్రయాణికులు ప్రస్తుతం వివిధ సేవల కోసం బహుళ యాప్‌లు, వెబ్‌సైట్‌లను యాక్సెస్ చేస్తున్నారు. టికెట్ల బుకింగ్ కోసం  రైల్ కనెక్ట్, భోజనం ఆర్డర్ చేయడానికి ఫుడ్ ఆన్ ట్రాక్, ఫీడ్‌బ్యాక్ అందించేందుకు రైల్ మదద్, అన్ రిజర్వ్‌డ్ టికెట్ల కోసం యూటీఎస్, రైలు స్టేటస్ తెలుసుకునేందుకు నేషనల్ ట్రైన్ ఎంక్వైరీ సిస్టమ్‌ను వినియోగిస్తున్నారు. టికెట్ల బుకింగ్ కోసం ప్రత్యేక హక్కులు ఉన్న ఆర్‌సీటీసీ రైల్ కనెక్ట్ 100 మిలియన్స్ డౌన్‌లోడ్స్‌ను అధిగమించింది. ఈ యాప్ రైల్వేలోనే అత్యంత ప్రజాదారణ ఉన్న యాప్‌ను నిలిచింది. ఇతర ప్లాట్‌ఫామ్స్ సైతం టికెట్ బుకింగ్స్ కోసం ఐఆర్‌సీటీసీపైనే ఆధారపడుతుంటాయి.ఇదిలా ఉండగా.. ఇటీవల భారతీయ టికెట్ల బుకింగ్‌లో పలు మార్పులు చేసింది. ప్రయాణీకుల రిజర్వేషన్ వ్యవస్థలో గణనీయమైన మార్పులను అమలు చేస్తోంది. ప్రస్తుతం రైలు బయలుదేరడానికి నాలుగు గంటల ముందు చార్ట్ తయారవుతుండగా.. ఇకపై ఎనిమిది గంటల ముందే రైల్వే చార్ట్‌ను ప్రిపేర్ చేయనున్నది. దాంతో ప్రయాణికులకు ఇబ్బందులు తప్పనున్నాయి. మధ్యాహ్నం 2 గంటలకు గంటలకు బయలుదేరే చార్ట్ ముందురోజు రాత్రి 9 గంటలకు చార్ట్ రెడీ అవుతుంది. మరో వైపు తత్కాల్ టికెట్ బుకింగ్‌లోనూ రైల్వేశాఖ కీలక నిర్ణయం తీసుకుంది. తత్కాల్ టికెట్లు బుకింగ్‌కు ఆధార్ అథంటికేషన్ తప్పనిసరి చేసింది. దళారులకు అడ్డుకట్ట వేసేందుకు రైల్వేశాఖ ఆధార్‌తో అనుసంధానించింది

# టికెట్ చార్జీలు, తత్కాల్ బుకింగ్, రైల్వే చార్ట్..




నేటి నుంచి రైల్వేల్లో కీలక మార్పులు ఇవే..  ఎ ఈ ఆర్థిక సంవత్సరంలో మరో మాసం ముగిసింది. నేటి నుంచి జులై ప్రారంభం అయ్యింది. అయితే, జులై ఒకటి నుంచి పలు కీలక రూల్స్ మారిపోయాయి. ఎ టికెట్ చార్జీలు, తత్కాల్ బుకింగ్, రైల్వే చార్ట్.. నేటి నుంచి రైల్వేల్లో కీలక మార్పులు ఇవే..

ఎ ఈ ఆర్థిక సంవత్సరంలో మరో మాసం ముగిసింది. నేటి నుంచి జులై ప్రారంభం అయ్యింది. అయితే, జులై ఒకటి నుంచి పలు కీలక రూల్స్ మారిపోయాయి. ఇందులో పాన్‌కార్డ్ నుంచి బ్యాంకింగ్, రైల్వే టికెట్ బుకింగ్, గ్యాస్ సిలిండర్ ధర, క్రెడిట్ కార్డుల వరకు రూల్స్ ఉన్నాయి. అయితే, నేటి నుంచి రైల్వేలో కీలక మార్పులు (%జష్ఠుఅస్త్రఅస్త్ర అమల్లోకి వచ్చాయి. ఇందులో కార్యకలాపాలను క్రమబద్ధీకరించడం, ప్రయాణికుల సౌకర్యాన్ని మెరుగుపరచడం వంటివి ఉన్నాయి. నేటి నుంచి అమల్లోకి వచ్చిన కీలక మార్పులేంటో ఇప్పుడు చూద్దాం..

**పెరగనున్న రైలు టికెట్ చార్జీలు..**

నేటి నుంచి రైలు టికెట్ చార్జీలు పెరిగాయి. మెయిల్, ఎక్స్‌ప్రెస్ రైళ్లలో ఏసీ కోచ్‌లలో కిలోమీటరుకు రెండు పైసలు, నాన్ ఏసీ క్లాస్‌లో కిలోమీటరుకు ఒక పైసా చొప్పున ఛార్జీల పెంపు నేటి నుంచి అమల్లోకి వచ్చింది. నూతన ఛార్జీల పట్టికను సోమవారం రైల్వే శాఖ విడుదల చేసింది. 2020లో ఛార్జీల సవరణ తర్వాత దాదాపు ఐదేళ్లకు మళ్లీ ఛార్జీలు పెరిగాయి. నాన్ ఏసీ (స్లీపర్, సెకండ్ సీటింగ్) కేటగిరిల్లో టికెట్‌పై కిలోమీటర్‌కు ఒక పైసా, థర్డ్ ఏసీ నుంచి ఫస్ట్ ఏసీ వరకు అన్ని క్లాస్‌లలో కిలోమీటర్‌కు 2 పైసలు పెరిగింది. 500 కిలోమీటర్ల వరకు ప్రయాణానికి సెకండ్ క్లాస్ రైలు టికెట్ల ధరలు, ఎంఎస్‌టీలో ఎలాంటి మార్పులు ఉండవు. కానీ, 500 కిలోమీటర్ల కంటే ఎక్కువ దూరం ఉంటే.. ఆ ప్రయాణికులు ప్రతి కిలోమీటర్‌కు అర పైసా చెల్లించాల్సి ఉంటుంది.

**తత్కాల్ టికెట్ల బుకింగ్ ఇక కఠినం..**

రైల్వేశాఖ జులై ఒకటి నుంచి తత్కాల్ టికెట్ల బుకింగ్‌ను కఠినతరం చేసింది. ఇకపై తత్కాల్ టికెట్లు ఐఆర్‌సీటీసీ అకౌంట్‌తో ఆధార్ లింక్ చేసిన ప్రయాణికులకు మాత్రమే అందుబాటులో ఉంటాయి. నేటి నుంచి ఓటీపీ ఆధారిత అథంటికేషన్ తప్పనిసరి చేసింది. దాంతో ఆధార్ అకౌంట్‌తో లింక్ చేయబడిన మొబైల్ నంబర్‌కు ఓటీపీ వస్తుంది. తత్కాల్ బుకింగ్ ప్రారంభమైన మొదటి అరగంటలో రైల్వే ఏజెంట్లు బుకింగ్ చేసేందుకు అనుమతి ఉండదు. ఏజెంట్లు పెద్ద ఎత్తున టికెట్లను బుక్ చేస్తున్నారని విమర్శల నేపథ్యంలో ఐఆర్‌సీటీసీ ఈ నిర్ణయం తీసుకున్నది. దాంతో ప్రయాణికులకు ఊరట కలుగనున్నది.

ఎనిమిది గంటల ముందే రైల్వే చార్ట్ సిద్ధం..

టికెట్ల రిజర్వేషన్లలో ఎదురవుతున్న ఇబ్బందులను తొలగించేందుకు భారతీయ రైల్వేలు కీలక నిర్ణయాలు తీసుకున్నది. రైళ్లు బయలుదేరడానికి ఎనిమిదిగంటల ముందే రిజర్వేషన్ చార్టులను సిద్ధం చేయాలని రైల్వే బోర్డు ప్రతిపాదించింది. అంటే మధ్యాహ్నం 2 గంటలకు బయలుదేరే రైలు రిజర్వేషన్ చార్టులు ముందు రోజు రాత్రి 9గంటలకు సిద్ధం చేయబోతున్నది. వెయిటింగ్ లిస్ట్ స్టేటస్ మరింత ముందుగానే తెలియడంతో దూర ప్రాంతాలు.. శివారు ప్రాంతాల నుంచి వచ్చే ప్రయాణికులకు ప్రయోజన కరంగా ఉంటుందని రైల్వే భావిస్తున్నది.

వెయిట్‌లిస్ట్ నిర్ధారించబడకపోతే ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకునేందుకు మరింత సమయం ఉండనున్నది. కొత్త ప్యాసింజర్ రిజర్వేషన్ సిస్టమ్  ద్వారా ఇప్పుడు నిమిషానికి 1.5 లక్షలకు పైగా టిక్కెట్లను బుక్ చేసుకోవచ్చని రైల్వే బోర్డు తెలిపింది. దాంతో పాటు, జులై ఒకటి నుంచి ఐఆర్‌సీటీసీ వెబ్‌సైట్, మొబైల్ యాప్ నుంచి తత్కాల్ టికెట్ బుకింగ్‌కు సంబంధించి మార్పులు ఉంటాయి. ఇకపై అథెంటికేషన్ యూజర్స్ మాత్రమే తత్కాల్ టికెట్లను ఆన్‌లైన్‌లో బుక్ చేసుకునేందుకు అనుమతి ఉంటుంది. దాంతో పాటు జులై చివరి నుంచి తత్కాల్ టికెట్ బుకింగ్ కోసం వన్ టైమ్ పిన్ (%ూు%) ఆధారిత వెరిఫికేషన్ జరుగనున్నది. ఈ ఆన్‌లైన్ అథంటికేషన్ ప్రక్రియలో యూజర్లు డిజి లాకర్ అకౌంట్ సహాయం తీసుకోవచ్చు. డిజిలాకర్, ఏదైనా ఇతర ప్రభుత్వ ఐడీలో సేవ్ చేయబడిన ఆధార్ కార్డ్ డేటాను ధృవీకరణ కోసం ఉపయోగించవచ్చని రైల్వేశాఖ పేర్కొంది.

**వెయిటింగ్ లిస్ట్ పరిమితి 60 శాతానికి పెంపు**

ప్రయాణికుల వెయిటింగ్ లిస్ట్ పరిమితిని అన్ని ఏసీ తరగతులకు 25 నుంచి 60 శాతానికి, నాన్ ఏసీ తరగతుల్లో 30 శాతానికి పెంచుతూ రైల్వే శాఖ ఇటీవలే ఉత్తర్వులు జారీ చేసిన విషయం తెలిసిందే. సవరించిన సీఆర్ఐఎస్ (సెంటర్ ఫర్ రైల్వే ఇన్ఫర్మేషన్ సిస్టం) ఉత్తర్వులు జూన్ 16 నుంచి అమల్లోకి రానున్నాయి. ఏప్రిల్ 17న జారీచేసిన సీఆర్ఐఎస్ ఉత్తర్వుల ప్రకారం, అన్ని తరగతుల్లో ప్రయాణికుల వెయిటింగ్ లిస్ట్ పరిమితిని 25 శాతానికి పరిమితం చేశారు.టికెట్ చార్జీలు, తత్కాల్ బుకింగ్, రైల్వే చార్ట్.. నేటి నుంచి రైల్వేల్లో కీలక మార్పులు ఇవే..  ఎ ఈ ఆర్థిక సంవత్సరంలో మరో మాసం ముగిసింది. నేటి నుంచి జులై ప్రారంభం అయ్యింది. అయితే, జులై ఒకటి నుంచి పలు కీలక రూల్స్ మారిపోయాయి. ఎ టికెట్ చార్జీలు, తత్కాల్ బుకింగ్, రైల్వే చార్ట్.. నేటి నుంచి రైల్వేల్లో కీలక మార్పులు ఇవే.. ఎ ఈ ఆర్థిక సంవత్సరంలో మరో మాసం ముగిసింది. నేటి నుంచి జులై ప్రారంభం అయ్యింది. అయితే, జులై ఒకటి నుంచి పలు కీలక రూల్స్ మారిపోయాయి. ఇందులో పాన్‌కార్డ్ నుంచి బ్యాంకింగ్, రైల్వే టికెట్ బుకింగ్, గ్యాస్ సిలిండర్ ధర, క్రెడిట్ కార్డుల వరకు రూల్స్ ఉన్నాయి. అయితే, నేటి నుంచి రైల్వేలో కీలక మార్పులు అమల్లోకి వచ్చాయి. ఇందులో కార్యకలాపాలను క్రమబద్ధీకరించడం, ప్రయాణికుల సౌకర్యాన్ని మెరుగుపరచడం వంటివి ఉన్నాయి. నేటి నుంచి అమల్లోకి వచ్చిన కీలక మార్పులేంటో ఇప్పుడు చూద్దాం..

**పెరగనున్న రైలు టికెట్ చార్జీలు..**

నేటి నుంచి రైలు టికెట్ చార్జీలు పెరిగాయి. మెయిల్, ఎక్స్‌ప్రెస్ రైళ్లలో ఏసీ కోచ్‌లలో కిలోమీటరుకు రెండు పైసలు, నాన్ ఏసీ క్లాస్‌లో కిలోమీటరుకు ఒక పైసా చొప్పున ఛార్జీల పెంపు నేటి నుంచి అమల్లోకి వచ్చింది. నూతన ఛార్జీల పట్టికను సోమవారం రైల్వే శాఖ విడుదల చేసింది. 2020లో ఛార్జీల సవరణ తర్వాత దాదాపు ఐదేళ్లకు మళ్లీ ఛార్జీలు పెరిగాయి. నాన్ ఏసీ (స్లీపర్, సెకండ్ సీటింగ్) కేటగిరిల్లో టికెట్‌పై కిలోమీటర్‌కు ఒక పైసా, థర్డ్ ఏసీ నుంచి ఫస్ట్ ఏసీ వరకు అన్ని క్లాస్‌లలో కిలోమీటర్‌కు 2 పైసలు పెరిగింది. 500 కిలోమీటర్ల వరకు ప్రయాణానికి సెకండ్ క్లాస్ రైలు టికెట్ల ధరలు, ఎంఎస్‌టీలో ఎలాంటి మార్పులు ఉండవు. కానీ, 500 కిలోమీటర్ల కంటే ఎక్కువ దూరం ఉంటే.. ఆ ప్రయాణికులు ప్రతి కిలోమీటర్‌కు అర పైసా చెల్లించాల్సి ఉంటుంది.తత్కాల్ టికెట్ల బుకింగ్ ఇక కఠినం..

# ఎక్స్‌అమ్మేసిన ఎలాన్ మస్క్





ప్రపంచవ్యాప్తంగా డేటా, మోడల్స్, కంప్యూట్, డిస్ట్రిబ్యూషన్ స్కిల్స్ అనుసంధానం చేయడానికి ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్ మరో వినూత్న స్టెప్ తీసుకున్నారు. ఇది ప్రపంచాన్నే ప్రతిబింబిస్తుందని, మానవ పురోగతిని మరింత వేగవంతం చేస్తుందని విశ్వసిస్తున్నారు.అగ్రరాజ్యం అమెరికాని తన కనుసన్నల్లో నడిపిస్తున్నారనే విమర్శలేకాదు, ప్రశంసలు కూడా అందుకుంటున్నారు ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్. ట్రంప్ సర్కారుకు సీనియర్ సలహాదారుగా, ఒక ప్రక్క టెస్లా, మరోప్రక్క తన స్పేస్ ఎక్స్ సంస్థ సాధిస్తోన్న విజయాలతో మరింత అప్రతిహతంగా దూసుకుపోతున్నారు. 2022 అక్టోబర్ లో సోషల్ మీడియా దిగ్గజం ట్విట్టర్ ను కొనుగోలు చేసిన ఎలాన్ మస్క్ ఇప్పుడు ఆ సంస్థను అమ్మేసినట్టు ప్రకటించారు. ప్రస్తుతం ఎక్స్‌కు 600 మిలియన్ల మంది యూజర్ల ఉన్నారని,'ఈరోజు మేము అధికారికంగా డేటా, మోడల్స్, కంప్యూట్, డిస్ట్రిబ్యూషన్, ప్రతిభను అనుసంధానం చేయడానికి అడుగు వేస్తున్నాం.. ఇది ప్రపంచాన్ని ప్రతిబింబించడమే కాకుండా మానవ పురోగతిని మరింత వేగవంతం చేసే సమర్ధవంతమైన వేదికను నిర్మించడానికి మాకు వీలు కల్పిస్తుంది.' అని మస్క్ పేర్కొన్నారు.అయితే ఈ డీల్ బయట వ్యక్తులు లేదా సంస్థలతో మాత్రం కాదు. ఎలాన్ మస్క్ తన స్వంత ఏఐ స్టార్టప్ కంపెనీ అయిన 'ఎక్స్ఏఐ' (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సంస్థ) కు మాత్రమే విక్రయించడం గమనార్హం. ఈ మేరకు ఎక్స్‌లో మస్క్ పోస్ట్ చేశారు. మొత్తం 33 బిలియన్ డాలర్ల (అంటే 2.80 లక్షల కోట్లు)కు ఎక్స్‌ను అమ్మేసినట్లు చెప్పారు. దీంతో ప్రస్తుతం 'ఎక్స్ఏఐ' విలువ 80 బిలయన్ డాలర్లుగా మస్క్ తెలిపారు. ఈ లావాదేవీ పూర్తిగా స్టాక్ రూపంలో జరిగిందని, దీంతో  విలువ  బిలియన్లుగా ఉందని మస్క్ పేర్కొన్నారు. 'ఎక్స్' విలువ బిలియన్లుగా (విలువ 45 బిలియన్, ఇందులో అప్పులు  బిలియన్)గా అంచనా వేశామని మస్క్ 'ఎక్స్' పోస్ట్‌లో తెలిపారు.అధునాత ఏఐ టెక్నాలజీని ఎక్స్‌కు అనుసంధానం చేయడం ద్వారా ఉత్తమ ఫలితాలు సాధించవచ్చని మస్క్ తన పోస్టులో తెలిపారు. ఈ ప్రకటన టెక్ పరిశ్రమలో సంచలనంగా మారింది. ఎందుకంటే ఇది మస్క్ వ్యాపార సామ్రాజ్యంలో మరో కొత్త వ్యూహాత్మక మలుపుగా భావిస్తున్నారు. ఎలాన్ మస్క్ 2022లో ట్విట్టర్‌ను 44 బిలియన్లకు కొనుగోలు చేసి, దాని ంపేరును 'ఎక్స్'గా మార్చారు. అప్పటి నుంచి ఈ వేదికలో సిబ్బంది తగ్గింపు, కంటెంట్ మోడరేషన్ నిబంధనల సడలింపు, ధృవీకరణ విధానాల సవరణ వంటి అనేక మార్పులు, ఇంకా గ్రోక్ ఫీచర్ వంటి విప్లవాత్మకమైన మార్పులు తీసుకొచ్చారు. ఈ నిర్ణయాల వల్ల మొదట్లో ప్రకటనదారులు దూరమవడం, వివాదాలు చెలరేగడం జరిగినప్పటికీ, 2025 నాటికి 'ఎక్స్' తన విలువను చాలావరకూ పునరుద్ధరించుకుంది, 1 బిలియన్ కొత్త ఈక్విటీ సేకరించగలిగింది.

తెలంగాణ సేన
TELANGANA SENA TELUGU DAILY
తెలుగు దినపత్రిక
శుక్రవారం 04 - 07 - 2025






# ‘ఈ నగరానికి ఏమైంది’ సీక్వెల్‌లో బాలకృష్ణ!

తెలుగు యువతను విశేషంగా ఆకట్టుకున్న సినిమాలలో ‘ఈ నగరానికి ఏమైంది?’ ఒకటి. తరుణ్ భాస్కర్ దర్శకత్వంలో వచ్చిన ఈ చిత్రం సూపర్ హిట్‌ని అందుకుంది. అయితే ఈ సినిమా సీక్వెల్ కోసం ప్రేక్షకుల ఆసక్తిగా ఎదురుచూస్తున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలోనే తాజాగా సీక్వెల్‌ను ప్రకటించాడు దర్శకుడు తరుణ్ భాస్కర్. ‘ఈ%చీ%ఈ రిపీట్’ అనే టైటిల్‌తో ఈ సీక్వెల్ రాబోతుండగా.. విశ్వక్ సేన్, సాయిసుశాంత్‌రెడ్డి, అభినవ్ గోమటం, వెంకటేష్ కాకుమాను ఈ సీక్వెల్‌లో కూడా హంగామా చేయనున్నారు. అయితే తాజాగా ఈ సినిమాకు సంబంధించి ఒక క్రేజీ అప్‌డేట్ సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఈ సినిమాలో నటుడు నందమూరి బాలకృష్ణ (%ధీుశ్రీఖఎతీఅంష్ట్రఖు%) అతిథి పాత్రలో కనిపించబోతున్నట్లు వార్తలు వస్తున్నాయి. విశ్వక్ సేన్‌కి బాలయ్య అంటే ప్రత్యేక అభిమానం. ఇప్పటికే ఈ విషయాన్ని చాలాసార్లు పలు ఇంటర్వ్యూలో చెప్పుకోచ్చాడు. అయితే ఈ రిలేషన్‌తోనే బాలయ్యని ‘ఈ నగరానికి ఏమైంది’ సీక్వెల్‌లో నటించమని విశ్వక్ అడిగినట్లు తెలుస్తుంది. దీనికి బాలయ్య కూడా ఒకే చెప్పినట్లు సమాచారం. అయితే ఇది నిజమో కాదో తెలియాలంటే సినిమా వచ్చేవరకు ఆగాల్సిందే. సురేష్ ప్రొడక్షన్ బ్యానర్‌పై డి.సురేశ్‌బాబు, సృజన్ యరబోలు నిర్మిస్తున్న ఈ సినిమాకు వివేక్ సాగర్ సంగీతం అందిస్తున్నాడు.

# అల్లు అర్జున్ స్టార్‌డమ్‌ని మరెవరూ టచ్ చేయలేరు..

పుష్ప2 సినిమా అల్లు అర్జున్ స్టార్‌డమ్‌ని ఆకాశానికి చేర్చిందనేది తెలిసిందే. ప్రస్తుతం దేశవ్యాప్తంగా అనేక మంది టాప్ స్టార్స్ ఉండగా ఒక్కసారిగా వీరందరినీ మన బన్నీ దాటేశాడు. తన తదుపరి సినిమాకి ఏకంగా రూ.300కోట్ల రెమ్యునరేషన్ అందుకుంటున్నాడనే వార్త టాప్ బాలీవుడ్ స్టార్స్‌కి కూడా దిమ్మదిరిగిపోయేలా షాక్ ఇచ్చింది. ఓ వైపు ఎంతో కాలంగా ఇంటర్నేషనల్ స్టార్స్‌గా వెలుగొందుతున్న ఎందరో బాలీవుడ్ హీరోలు, మరోవైపు ఇటీవలే గ్లోబల్ స్టార్స్‌గా మారిన దక్షిణాది హీరోలు.. మరి వీరందరిలో భవిష్యత్తులో బన్నీని బీట్ చేయగల హీరో ఎవరు? అనే ప్రశ్నలు చర్చలు చోటు చేసుకుంటున్నాయి. ఈ నేపథ్యంలోనే అల్లు అర్జున్ స్టార్‌డమ్‌ని బీట్ చేయడం ఇప్పట్లో మరెవరికీ సాధ్యం కాదు ఓ టాప్ డైరెక్టర్ తేల్చేయడం విశేషం. ఆయన కూడా సాదా సీదా హిందీ సినిమాల దర్శకుడేమీ కాదు అనేక హిట్ చిత్రాలు అందించిన అగ్రగామి బాలీవుడ్ దర్శకుడు మధర్ భండార్కర్ తాజాగా ఆయన మాట్లాడుతూ ఈ అభిప్రాయం వ్యక్తం చేయడం సంచలనంగా మారింది. “సమీప రోజుల్లో, ఎవ్వరూ కూడా అల్లూ అర్జున్ దక్కించుకున్న క్రేజ్‌ను కనీసం తాకలేరు. ఆయన నిజమైన పాన్‌ఇండియా స్టార్” అని మధుర్ భండార్కర్ అన్నారు. అంతేకాదు.. పుష్ప సినిమా కోసం అల్లు అర్జున్ ఆ పాత్రలో పరకాయ ప్రవేశం చేసిన తీరు. ఆయన ట్రాన్స్‌ఫర్మేషన్ భారీగా మాస్ ఆకర్షణను సంపాదించి పెట్టిందని ప్రాంతాలకతీతంగా అల్లు అర్జున్‌ను ప్రేక్షకులతో కనెక్ట్ చేసిందని ఆయన అభిప్రాయపడ్డారు. పుష్ప సినిమా విజయం గతంగా మారిపోయినా ఇప్పటికీ అల్లు అర్జున్‌ను ప్రశంసిస్తున్న వారి జాబితా అంతకంతకూ పెరిగిపోతుండడం విశేషం. బన్నీని ఆకాశానికి ఎత్తేస్తున్న బాలీవుడ్ ప్రముఖుల్లో మధుర్ భండార్కర్ మాత్రమే కాదు అల్లు అర్జున్ మాత్రమే పుష్ప చేగలడంటూ బాలీవుడ్ టాప్ హీరో హృతిక్ రోషన్ అన్నాడు. అతని ఎనర్జీ ఎక్స్‌ట్రార్డినరీ అంటూ యువ హీరో కార్తీక్ ఆర్యన్ పొగిడితే...ఐకాన్‌స్టార్‌తో ఒక్కసినిమాలో అయినా నటించాలని ఉందని బాలీవుడ్ నటి అనన్య పాండే తపిస్తున్నారు. అతని లాంటి డ్యాన్సర్‌ని చూడలేదని టాప్ కొరియోగ్రాఫర్ ఫరాఖాన్ తేల్చేశారు. ఆయన ఎనర్జీ మరెవరికీ సాధ్యం కాదు అని బాలీవుడ్‌లో ఎనర్జిటిక్ హీరోగా పేరున్న షాహిద్ కపూర్ ఒప్పేసుకున్నాడు. అతనో స్టైల్ ఐకాన్ అంటూ మరో బాలీవుడ్ స్టార్ రణవీర్ సింగ్‌లు...అభివర్ణించాడు. ఇలా ఎందరో బన్నీపై భారీ స్థాయిలో ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు. త్వరలో షూటింగ్ ప్రారంభం కానున్న అల్లు అర్జున్ అట్లీల సినిమా పై అంచనాలను వీరి అభిప్రాయాలు మరింతగా పెంచేస్తున్నాయనేది నిజం. ఈ నేపథ్యంలో ఆ స్థాయి అంచనాలను అందుకోవడానికి బన్నీ అట్లీ ద్వయం మరింతగా కృషి చేయకతప్పదు.



# చివరి శ్వాస వరకు నటిగానే ఉంటా.. ‘డాక్టర్’ రూమర్‌పై హీరోయిన్ క్లారిటీ

కోమలి ప్రసాద్ నటిగా తెలుగు తెరపై తనకు వచ్చి అవకాశాల్ని సద్వినియోగం చేసుకుంటూ మంచి నటిగా పేరు సంపాదించుకున్నారు. ఇక త్వరలోనే ‘శశివదనే’ చిత్రంతో తెరపైకి రాబోతోన్నారు. ఈలోపు కోమలి ప్రసాద్ మీద సోషల్ మీడియా, మీడియాలో ఓ అసత్య ప్రచారం మొదలైంది. యాక్టింగ్ కెరీర్‌ను వదిలి పెట్టారని, డాక్టర్ వృత్తిలోకి వెళ్లారని కోమలి ప్రసాద్ మీద రూమర్లు క్రియేట్ చేశారు. దీంతో ఈ వార్తల్ని ఖండిస్తూ కోమలి ప్రసాద్ సోషల్ మీడియాలో పోస్ట్ వేశారు. ‘అందరికీ నమస్కారం. నేను డాక్టర్ అయ్యానని, నటనకు పూర్తిగా దూరం అయ్యానంటూ అసత్య ప్రచారాలు, తప్పుదోవ పట్టించే వార్తల్ని ప్రచురిస్తున్నారు. ప్రముఖ మీడియా సంస్థలు కూడా ఈ రూమర్లను నిజం అన్నట్టుగా ప్రచారం చేస్తున్నాయి. కానీ ఇందులో ఎలాంటి నిజం లేదని అందరికీ స్పష్టంగా తెలియజేయాలని అనుకుంటున్నాను. ఎన్నో కష్టాలు ఎదుర్కొని, ఎంతో కష్టపడి ఇప్పటి వరకు సినిమాల్లో కెరీర్‌ను కొనసాగిస్తూ ఈ స్థాయి వరకు వచ్చాను. ఆ శివుని ఆశీస్సులతో నా కెరీర్‌ను ముందుకు సాగిస్తున్నాను. నాలో, నా శ్రేయోభిలాషులలో అనవసరమైన ఆందోళనలను రేకెత్తించేలా ఈ రూమర్లను ప్రచారం చేస్తున్నారు. ఇలా తప్పుదారి పట్టించే సమాచారం వ్యాప్తి చెందకూడదని నేను కోరుకుంటున్నాను. అందుకే ఈ స్పష్టతనిస్తూ పోస్ట్ వేస్తున్నాను. చివరి శ్వాస వరకు నటిగా నా బెస్ట్ ఇచ్చేందుకు ప్రయత్నిస్తూనే ఉంటాను. ఈ ప్రయాణంలో నా వెన్నంటే ఉన్న నా శ్రేయోభిలాషులందరికీ, నా కంటే నన్ను ఎక్కువగా నమ్మిన వారందరికీ ధన్యవాదాలు. నేను ప్రస్తుతం నా స్క్రిప్టులను జాగ్రత్తగా ఎంచుకుంటున్నాను. త్వరలో కొత్త ప్రకటనలతో మీ అందరినీ చాలా గర్వపడేలా చేస్తాను’ అని కోమలి ప్రసాద్ అన్నారు



# బాలీవుడ్‌లో అవకాశాలు.. నా అభిమానులను బాధపెట్టే సినిమాలు చేయను



మంచు విష్ణు తన డ్రీమ్ ప్రాజెక్ట్ కన్నప్పను బాలీవుడ్ డైరెక్టర్ ముకేశ్ కుమార్‌తో తీశారు. టాలీవుడ్‌లో ఎవరూ దొరకలేదా? అంటే? వరుస ఫ్లాపులు అందుకున్న తనతో కన్నప్ప వంటి మైథాలజీ సినిమా తీసేందుకు ఎవరూ ముందుకు రారని అసలు విషయం చెప్పారు. అందుకే మహాభారత్ సీరియల్ తీసిన ముకేశ్‌తో కన్నప్ప సినిమాను తెరకెక్కించినట్లు వెల్లడించారు. మరి హీరోగా బాలీవుడ్‌లో అడుగుపెట్టే ఆలోచనలేమైనా ఉన్నాయా? అంటే విష్ణు ఇలా స్పందించారు. ఇండియా టుడేకు ఇచ్చిన ఇంటర్వ్యూలో విష్ణు మాట్లాడుతూ.. చాలాకాలం క్రితం హిందీలో సినిమా చేయమని కొందరు నన్ను సంప్రదించారు. కానీ వారు ఆఫర్ చేసినవేవీ నాకు నచ్చకపోవడంతో అక్కడ సినిమాలు చేయలేదు. పైగా నటుడిగా నాకంటూ ఓ స్థానాన్ని సంపాదించుకున్నాను. అదే సమయంలో అభిమానుల ప్రేమను పొందాను. వారిని నేను గౌరవించాల్సిన అవసరం ఉంది. ఏవి పడితే అవి చేసి వారిని నేను బాధపెట్టలేను. ఉదాహరణకు స్టార్ హీరో అజిత్‌ను తీసుకుందాం. ఆయన ఇండియాలోనే పెద్ద సూపర్‌స్టార్స్‌లో ఒకరు. షారూఖ్ ఖాన్ అశోక మూవీలో ఆయన సైడ్ రోల్ చేశారు. అది నాకు నచ్చలేదు. అజిత్ అన్నతో మాట్లాడే అవకాశం వచ్చినప్పుడు.. మీరు ఇంత చిన్న పాత్ర చేసినందుకు నిరాశచెందాను అని చెప్పాను. అందుకాయన చిన్నగా నవ్వి సైలెంట్‌గా ఉండిపోయారు. కాబట్టి ఏదో ఒక రోల్.. అని లైట్ తీసుకుని సినిమా చేయలేను. జనాలకు నచ్చినా, నచ్చకపోయినా నా ఇష్టమొచ్చిన సినిమాలు చేస్తా అని సెల్ఫిష్‌గా ఆలోచించలేను అని విష్ణు చెప్పుకొచ్చారు. కన్నప్ప సినిమా విషయానికి వస్తే.. విష్ణు తిన్నడు/కన్నప్పగా నటించారు. అక్షయ్ కుమార్, ప్రభాస్, మోహన్‌లాల్, శరత్‌కుమార్, కాజల్ ముఖ్య పాత్రలు పోషించారు. జూన్ 27న విడుదలైన ఈ చిత్రానికి పాజిటివ్ టాక్ లభించింది.

Editor, printed and owned by Bommarboyina Venkanna, Associate Editor K Rajendra Prasad “office: Amber Nagar, Parshigutta, Secundrabad, Cell.no: 099592 36324, 9912824332